లేజర్ చికిత్స
- అత్యంత అధునాతన లేజర్ పరికరంతో చిగుళ్ల వ్యాధికి ప్రత్యేక చికిత్స.
- 7గురు స్పెషలిస్టు డాక్టర్లు కలిగిన ఏకైక సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల.
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు వారి కుటుంబసభ్యులకు రీయంబర్స్‌మెంట్ సదుపాయం కలదు.
డాక్టర్ అల్లూరు సురేష్‌కుమార్‌రెడ్డి, M.D.S.
Professor, Endodontics
KCR సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
పాగతోట, నెల్లూరు. ఫోన్ : 2303300.

Licenced to Post without Prepayment (AP/VJ-16/WPP/2012-13)

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు స్థాపితం: 1930 జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

Longest Living Newspaper in Telugu Journalism

సమీక్షం

సంపుటి: 83 • సంచిక: 16 • 19-4-2013 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

Hotel D.S.R Paradise

A/C Restaurant
- 50 varieties of Tandoori
- All varieties of Indian & Chinese dishes
- Ample car parking
అయ్యప్పగుడి సెంటర్, నెల్లూరు.
ఫోన్ : 2354888, 2308666
సెల్: 8008256888, www.dsrparadise.com

మంత్రులు బలిపీఠం ఎక్కాల్సిందేనా?

ప్రభవ Prabhava School
చిడి పాగతోట, నెల్లూరు.
ఫోన్ : 2333767, 2337573
అడ్మిషన్లు జరుగుచున్నవి

వీధిబడులకు, ఐ.ఐ.టి.లకు ఏదీ తీసిపోదు ఈ బడి.
www.prabhavaschool.com

వైఎస్.జగన్ కేసు తమ పాలిట యమపాశంగా మారడాన్ని మంత్రులు తట్టుకోలేక పోతున్నారు. జగన్ అవినీతి మీద సిబిఐ మోపుతున్న కేసులకు వైఎస్ హయాంలో విడుదలైన 26 జిఓలు ఆధారం. ఆ జిఓల వల్ల లబ్ధి పొందిన వారి నుంచి జగన్ లంచం డబ్బులు దండుకొన్నారని సిబిఐ చెప్తున్నది. లెక్కప్రకారం ఆ జిఓల మీద సంతకాలు పెట్టిన మంత్రులు కూడా కేసులో భాగం కావాలి. చాలాకాలం సిబిఐ మంత్రుల జోలికి వెళ్లలేదు. నెల్లూరుకు చెందిన అడ్వకేట్ పొన్నాల సుధాకర్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటీషన్ వేసి వారిని కేసులోకి లాగాడు. ఈ 26 జిఓల మీద ఆరుగురు మంత్రులు సంతకాలు చేశారు. వారిలో మోపిదేవి వెంకటరమణ ఇప్పటికే జైలులో వున్నాడు. ధర్మాన ప్రసాదరావు, సబితా ఇంద్రా రెడ్డిల మీద ఛార్జ్‌షీట్ పెట్టారు. కన్నా లక్ష్మీనారాయణ, పొన్నాల లక్ష్మయ్య, గీతారెడ్డి మిగిలి వున్నారు. తదుపరి ఛార్జిషీట్లలో వారి పేర్లు చేరవచ్చునని అంచనా. అవి నీతి కేసులో అభియోగాలు కోర్టులో నమోదైన తర్వాత కూడా మంత్రి పదవిలో కొనసాగడం అనైతికం. కానీ

కొరవ 14వ పేజీలో

నెల్లూరీయునికి 'ఢిల్లీ'లో ఘన సన్మానం

ఢిల్లీ ముఖ్యమంత్రి గౌ॥ షీలాదీక్షిత్ చెల్లెలు, ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు గౌ॥ రమాదీక్షిత్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకొంటున్న డాక్టర్ జి. కొండారెడ్డి
ప్రముఖ దంతవైద్య నిపుణులు డా॥జి. కొండారెడ్డి గారికి "ఢిల్లీ తెలుగుకళాసంఘం" తరఫున ఉగాది పురస్కారం మరియు ఘన సన్మానం జరిగిన శుభసందర్భంగా వారికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము.
డాక్టర్లు మరియు సిబ్బంది

డాక్టర్ జి.కొండారెడ్డి సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
బృందావనం, నెల్లూరు. ఫోన్ : 0861 - 2327235

నాణ్యతకు, మన్నికకు నమ్మకమైన చిరునామాగా గత 50 సం॥లుగా ఖాతాదారుల నమ్మకాన్ని పొంది 100% BIS 916 హాల్‌మార్క్ ఆభరణాలను గత దశాబ్దముగా అమ్మే ఏకైక సంస్థగా గుర్తింపు పొందిన న్యూ ఆంధ్రా జ్యూయలరి వారి నాజ్ జ్యూయలరి
మన ఊరు - మన నాజ్

అక్షయ తృతీయ కానుక ! నేడే బంగారు వృక్షం స్కీమ్ లో చేరండి, తరుగు, కూలీ లేకుండా బంగారు ఆభరణాలను పొందండి
naj జ్యూయలరి
957, జ్యూవెల్ జంక్షన్, మద్రాస్ బస్టాండ్ దగ్గర, ఆచారి వీధి, నెల్లూరు. ఫోన్ : 2331123, 2331323
www.najindia.com e-mail : myshop@najindia.com

ప్రజలపై పెద్ద బాధ్యత

ఏడాది ముందే దేశంలో ఎన్నికల వాతావరణం నెలకొన్నది. కేంద్రంలో రాజకీయ అస్థిరత్వం కొనసాగుతున్నది. అన్ని పార్టీలూ తతిమా విషయాలను పక్కనపెట్టి ఎన్నికల కోసం సన్నద్ధమౌతున్నాయి. మే నెలాఖరు లోపల మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం పతనమై పోతుందన్న ప్రచారం జోరుగా నడుస్తున్నది. ములాయం సింగ్ యాదవ్ మాటల తీరే అందుకు ఆధారం. పూర్తిగా ఆయన దయా దాక్షిణ్యాల మీద నిలబడి వున్నాడు మన్మోహన్‌సింగ్. డిఎంకె పక్కకు తప్పుకోవడంతో వచ్చిన దుస్థితి ఇది. ములాయంకు మధ్యంతర ఎన్నికల వల్ల చాలా లాభాలున్నాయి. ఉత్తర ప్రదేశ్ రాజకీయాలలో మాయావతి బలహీనంగా వుంది. ఆమె కోలుకొనే సమయం ఇవ్వకుండా పార్లమెంట్ ఎన్నికలు పెట్టించగలిగితే, మాయావతి ఆ రాష్ట్ర రాజకీయాలలో శాశ్వతంగా నీరసపడి పోతుంది. మరొకప్రక్క ఉత్తరప్రదేశ్‌లో తనకు అనుకూలంగా వున్న వాతావరణాన్ని వాడుకొంటే కనీసం 30 మంది ఎమ్పీలను గెలిపించుకోవచ్చు. రేపటి లోక్ సభలో కాంగ్రెస్, బిజెపిల తర్వాత అదే పెద్ద పార్టీ కాబోతుంది. ఒకవేళ మూడవ ఫ్రంట్‌కు అవకాశం వస్తే ప్రధాని పదవికి తాను తిరుగులేని అభ్యర్థిని అవుతాడు. ప్రధాని కావాలన్నది ములాయంకు ఎప్పటి నుంచో వున్న కల. అది నెరవేరే సూచన వున్నప్పుడు ఆయన ఎందుకు వదలుకొంటాడు.

మధ్యంతర ఎన్నికల కోసం బిజెపి కూడా ఆత్రంగా ఎదురు చూస్తున్నది. గుజరాత్ ఎన్నికల తర్వాత నరేంద్ర మోడి ప్రభంజనం దేశవ్యాప్తంగా ప్రచండంగా వీస్తున్నది. అన్ని సర్వేలూ దాన్ని ధృవ పరుస్తున్నాయి. కాంగ్రెస్ చాలా బలహీనంగా వుంది. రాహుల్ గాంధీలో నాయకత్వ లక్షణాలు లేవు. సోనియాగాంధీకి ఆరోగ్యం సరిగా లేదు. దేశంలోని కీలక రాష్ట్రాలు వేటిలో కాంగ్రెస్ అధికారంలో లేదు. పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో ఆ పార్టీ బలహీనంగా వుంది. కాంగ్రెస్ మీద పై చెయ్యి సాధించడానికి ఇంతకంటే మంచి అవకాశం ఆ పార్టీకి మరొకటి రాదు.

మన రాష్ట్రంలో వైఎస్.జగన్ కూడా సత్వర ఎన్నికలు కోరుకొంటున్నాడు. ఏదో ఒకరకంగా ఢిల్లీ సర్కారులో చేరిపోగలిగితే తను కేసుల నుంచి బయటపడగలనని ఆయన ఆశ.

ఒక్కటి మాత్రం నిజం. ఇప్పుడు మధ్యంతర ఎన్నికలు వచ్చినా, ఏడాది తర్వాత వచ్చినా కేంద్రంలో రాజకీయ అస్థిరత్వం తప్పదు. ఏ పార్టీకీ మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. ఏ కూటమిలోనూ ఐక్యత లేదు. కేంద్రంలోని సర్కారు కుక్క చింపిన విస్తరి వలె నడవక తప్పదు. అది దేశానికి ఎంత మాత్రం క్షేమం కాదు. అమెరికా, ఐరోపా ఆర్థిక సంక్షోభాల ప్రభావం ఇప్పుడిప్పుడే మన మీద కన్పిస్తున్నది. పారిశ్రామిక ప్రగతి మందగించి నిరుద్యోగం పెరిగి పోతున్నది. వ్యవసాయం కూడా చట్టుబండలుగా వుంది. ఆహార కొరత భయపెడుతున్నది. పేదరికం మరింత పెరగబోతున్నది. మన మన్మోహన్‌సింగ్ ఆర్థిక సంస్కరణలు దేశాన్ని తిరోగమనంలోకి నెట్టాయి. కొద్ది సంఖ్యలో పెద్ద పెద్ద కంపెనీలు, విదేశీ సంస్థలు తప్ప వాటివల్ల బహుళ ప్రజానీకం ప్రయోజనం పొందలేదు. అమెరికా ప్రేరేపిత ఆర్థిక సంస్కరణలు మనకు అచ్చి రావని అర్థమైపోయింది. మన దేశానికి మన ప్రజలకు తగిన రీతిలో ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికి సమర్థవంతమైన నాయకత్వం కావాలి. పటిష్టమైన పాలన కావాలి. మన్మోహన్‌సింగ్ ఎంత నిజాయితీపరుడో ఆయన పాలన అంత అవినీతి మయంగా నడిచింది ఈ తొమ్మిదేళ్ల కాలంలో. దానివల్ల ప్రజలలో ప్రభుత్వం పట్ల, రాజకీయ వ్యవస్థ పట్ల విశ్వాసం సడలిపోయింది. చిన్న చిన్న సంఘటనల పట్ల కూడా ప్రజాస్పందన ఎంత అసహనపూరితంగా వుందో ఢిల్లీ యువతిపై జరిగిన సామూహిక మానభంగ ఉదంతం నిరూపించింది. ప్రజలలో ఇటువంటి మానసిక వైఖరి ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదం.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమకు తగిన పార్టీని, ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో జాగ్రత్త వహించడం ప్రజల బాధ్యత. ఎన్నికల సమయంలో తప్పు చేస్తే ఆ తర్వాత ఐదేళ్లు బాధపడి ప్రయోజనం వుండదు. ప్రాంతీయ, కుల, మత, వ్యక్తిగత కోణాల నుంచి కాకుండా విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా ఓటు నిర్ణయం తీసుకోవడం ప్రజల మీదున్న పెద్ద బాధ్యత.

జమీన్‌రైతు

జనవాక్కు

ఉపన్యాసాలతో స్కూళ్లు బాగుపడవు!

నెల్లూరులో ఈ మధ్య జరిగిన యుటిఎఫ్ మహాసభలలో ప్రసంగించిన ఉపాధ్యాయ ఎంఎల్‌సి విరపు బాలసుబ్రహ్మణ్యం పాఠశాలలను పరిరక్షించకుంటే భవిష్యత్తు లేదని చెప్పారు. పరిరక్షణంటే ఏంటి? ఉపాధ్యాయులను ట్రాన్స్‌ఫర్లు చేయించడం, తగవులు తీర్చడం, రాజకీయాలు కాదు మన ఉపాధ్యాయ యూనియన్లు, ఎమ్మెల్సీలు చేయాల్సింది. ఉపాధ్యాయులను పాఠాలు బాగా చెప్పేట్లు చేయడం. వాళ్లు పనిచేసే ఊళ్లోలోనే ఉండేట్లు చేయడం, రాజకీయాల్లో పాల్గొనకుండా చేయడం, వ్యాపారాలు తదితర సొంత పనులపై మితిమీరిన శ్రద్ధచూపడం లాంటి వాటిని అరికట్టగలిగితే పాఠశాలలు వాటికవే పరిరక్షించబడతాయి. దీనివల్ల విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసిస్తారు. యూనియన్లు, ఎమ్మెల్సీలు ఈ కోణంలో కృషి చేయండి మంచి ఫలితాలు సాధించగలరు.

వి.కాంతిమతి — నెల్లూరు

పనికి మాలిన సిఎం!

ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రజలు ఎన్నుకొన్న ముఖ్యమంత్రి కాదు. కాంగ్రెస్ అధిష్టానం సిఫార్సు చేసిన వ్యక్తి. ఆయనకు సామాన్య, మధ్యతరగతి ప్రజల బాధలు తెలియవు. మరీ మూర్ఖంగా పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించనంటున్నాడు. రిజిస్ట్రేషన్ల ఛార్జీలు పెంచేశాడు. బియ్యం, నిత్యావసర వస్తువుల ధరలు ఏమాత్రం తగ్గించలేకపోయాడు. ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు సరిగ్గా పని చేయడం లేదు. పోలీసులు అధికారపార్టీ నేతలు చెప్పినట్లే వింటున్నారు. ముఖ్యమంత్రి నిజాయితీపరుడే కావచ్చు. ప్రజల బాధలు తీర్చలేని వ్యక్తి చేతిలో అధికారం ఉండి ప్రయోజనం లేకుండా పోతూంది.

టి.కామయ్య — నెల్లూరు

రంగడి దర్శనం

చాలా రోజులకు నెల్లూరు రంగనాయకుల స్వామిని దర్శించుకోవడం జరిగింది. స్వామిని శేషశయన భంగిమలో దేవేరులు, దిక్పాలకుల సమేతంగా చూడను రెండు కళ్లు చాలలేదు. మనస్సు బురదలోని పద్మంవలె సంపూర్తిగా తెరచుకొంది. 20ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత జరిగిన ఈ దర్శనం గూర్చి ఎంత చెప్పినా, యేమిరాసినా దిగదిడుపే. నిన్ను కన్నులారా గాంచే అవకాశం కల్పించిన నాగేశ్వరరావుకు, నీ సమక్షంలోనే గౌరవించి మర్యాదచేసిన జగ్గయ్యకు ధన్యవాదాలు. స్వామిరంగా మా నెల్లూరును సదా రక్షించు స్వామీ.

తూపిలి వనమాలి — నెల్లూరు

సంప్రదాయాలు దెబ్బతింటున్నాయి!

పాశ్చాత్య సంస్కృతీ సంప్రదాయాలు వేగంగా దేశంలోనికి చొచ్చుకొని వచ్చి

కొరవ 14వ పేజీలో

70 ఏళ్ల క్రితం ఈవారం

23-4-1943
పేజీలు : 4 వెల: 0-1-6

అరెస్టులు – శిక్షలు

14వ తేది అరెస్టు చేయబడిన జమీన్‌రైతు సహాయ సంపాదకుడు కె.ఎల్.ఎన్.సింహా గారిని 19వ తేది సాయంత్రం విడుదల చేశారు.

14వ తేదీన అరెస్ట్ చేయబడిన నెల్లూరు జిల్లా రైతు సంఘం ఏజెంటు రావిపాటి మహానంద చౌదరి గారిని విడుదల చేసి, పోలీసు నిఘాలో పొదిలిలోనే వుంచారు.

–విమర్శకుడు

రంధ్రాన్వేషి

శర్మ, జాషువ సత్కారాలు

తిక్కవరపు రామిరెడ్డి గారి తిక్కన జయంతి సందర్భంలో రెండవ వాయిదాగా దుర్భా సుబ్రహ్మణ్య శర్మ గారిని, 'కాందిసీకుడు' కృతి సమర్పణ సందర్భంలో జాషువా కవిని సత్కరించిన విషయం మన నెల్లూరులో వివాదాస్పదం కావడం మన మండల ఉద్రేకాన్ని చాటుతున్నది.

దీని పూర్వాపరాలు

జాషువా మన మండలానికి యుద్ధ ప్రచారక బురఖాలో వచ్చింది మొదలు ఆయన చర్యలు గాకుండా వెనుకరాని ఆయన మధుర కవిత్వమే విమర్శకు గురౌతూ వస్తున్నది మన వూర. శర్మ – శాస్త్రి వివాదాలు ఒకనాడు రేగడం, చల్లారడం – మరలా రేగడమే నెల్లూరు వాతావరణపు నిసర్గ గుణము. ఇవే మనకు బ్యాక్‌గ్రౌండ్.

శర్మగారికి 116లు. జాషువాకు 1116లా? అని కేసరి పత్రిక ఆశ్చర్యం! విచారిస్తాం.

50 ఏళ్ల క్రితం ఈవారం

19-4-1963
పేజీలు: 12 వెల: 0-20 న.పై

బంగాళాఖాతంలో చైనా నౌక?

14వ తేది బంగాళాఖాతంలో చైనా భాషతో పేరు వ్రాయబడిన ఒక నౌక కనపడింది. దానికి అనుసరణగా రెండు చిన్న నౌకలు గూడా ఉండినవి. ఆ మార్గంగా వస్తుండిన మన వ్యాపార నౌక 'జలపుష్ప' అనుమానంతో ఆ పరాయి నౌకను పలుకరించింది. కానీ జవాబు లేదు. పైగా అవి పరారు చిత్తగించినవి. ఈ విషయాన్ని జలపుష్ప నౌక శాఖకు తెలిపింది. మన విమానాలు గూడా వెతికాయిగానీ, వాటి జాడలేదు. ఈ నౌకలు ఎవరివో, ఎచ్చటి నుండి వచ్చినవో తెలియదని రక్షణ మంత్రి చవాన్ పార్లమెంటులో చెప్పారు. చైనా నుండి నౌకా దాడి మాత్రం జరగకపోవచ్చునని ప్రధాని నెహ్రూ వెలిబుచ్చారు.

నెల్లూరు ముచ్చట్లు

ముఖ్యమంత్రి

ఆంధ్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి గారు మే 19వ తేది తన 51వ జన్మదినాన్ని తిరుపతి స్వామి సాన్నిధ్యంలో గడిపి, మరురోజు నెల్లూరు వచ్చి, జిల్లా పరిషత్తు కార్యాలయ నూత్న భవనానికి ప్రవేశోత్సవం జరిపి, మరు రోజు పోతారట.

కోర్టు సెలవులు

జిల్లాలోని అన్ని కోర్టులు 28–4–1963 తేదీ మూయబడి సెలవుల అనంతరం మునిసిఫ్ కోర్టు 30–5–63 తేదీ, జిల్లా కోర్టులు, సబ్ కోర్టులు 17–6–63వ తేదీ తెరవబడతాయి.

నెల్లూరు ముచ్చట్లు

రెండవ పంటకు నీళ్లివ్వలేము!

జిల్లాలో రెండవ పంటకు ఈ యేడాది నీళ్లివ్వలేమని కలెక్టర్ బి.శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. 12వ తేది బంగ్లాలో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ సోమశిల డ్యామ్‌లో కేవలం తొమ్మిది టిఎంసిల నీళ్లున్నాయని, దీనిలో 7.5 టిఎంసిలు డెడ్ స్టోరేజి అన్నారు. జూన్ నెలలో ఒకవేళ ప్రాజెక్ట్‌కు పై నుంచి నీళ్ల వచ్చి చేరితే అప్పుడు ఓ సమావేశం ఏర్పాటుచేసి నీటి విడుదలపై నిర్ణయం తీసుకొంటామన్నారు. తొలి పంట ఎండ కుండా వాటర్ మేనేజ్ చేయడానికి పడిన కష్టాలను కలెక్టర్ ఈ సందర్భంగా విలేకరులకు వివరించారు.

ఎసి వేయని సినిమా హాళ్లు!

ఎండలు మండి పోతున్నాయి. కాసింత సేదతీరను నగరంలోని ఎసి సినిమా హాళ్లకు మ్యాట్నీ చూడను వెళ్లిన ప్రేక్షకులకు తీవ్ర నిరాశానిస్పృహలు ఎదు రవుతున్నాయి. మ్యాట్నీ మొదలైన అర గంటకు కరెంట్ పోతుండడంతో జనరే టర్ల మీద హాళ్ల యాజమాన్యాలు ఎసి వేయడం లేదు. కొన్నిచోట్ల వేసినా చల్ల దనం చాలక ప్రేక్షకులు ఇబ్బంది పడు తున్నారు. 80 రూపాయలు టిక్కెట్‌గా వసూలు చేసే హాళ్లలోనూ ఎసి వేయక జనాన్ని మగ్గబెడితే ఎలా? జాయింట్ కలెక్టర్‌గారు డ్యూటీలో భాగంగానే ఏదో ఒక రోజు మ్యాట్నీ షోకు వెళ్తే ప్రేక్షకులు పడే బాధలు మీకు తెలిసి వస్తాయి.

కలెక్టర్ బంగ్లాలో ఫోటో గ్యాలరీ!

కలెక్టర్ బి.శ్రీధర్‌రెడ్డి బంగ్లాలో అరుదైన ఫోటో గ్యాలరీ కనపడుతుంది. జిల్లాకు వచ్చిన రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ, ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిలకు కలెక్టర్ పుష్పగుచ్ఛా లతో స్వాగతం పలుకుతున్న ఫోటోలు అలరిస్తున్నాయి. దీనికితోడు కలెక్టర్ మానస పుత్రిక సరస్వతినిధి పథకంలో చదువుకొన్న పిల్లలతో తాను దిగిన ఫోటోలతోపాటు ఈ విషయమై హిందూ దినపత్రిక రిపోర్టింగ్ చేసిన వార్త తాలుకు వివరాల ఫ్రేమ్‌ను కూడా కలెక్టర్ తన బంగ్లాలో ప్రత్యేకంగా పెట్టుకొన్నారు.

జెఎస్‌రెడ్డి చేతికి టౌన్‌హాలు పెత్తనం!

టౌన్‌హాలు పెత్తనం మరోమారు జెఎస్‌రెడ్డి చేతికి వచ్చింది. ఇంతవరకు టౌన్‌హాలు పాలక వర్గం బాధ్యతలు చూస్తుండిన ఏ.వి.కృష్ణారెడ్డి స్థానంలో ఆయన తిరిగి 18వ తేది బాధ్యతలు చేప ట్టారు. టౌన్‌హాలును పునఃనిర్మించి అం దంగా ముస్తాబు చేసిన వదాన్యుడిగా జెఎస్‌రెడ్డికి ఎంతో పేరుంది. ప్రేక్షకులం దరికీ సౌకర్యంగా వుండేలా ఎంతో ఖర్చు పెట్టి టౌన్‌హాలును రూపుదిద్దారాయన. సౌండ్ సిస్టంకు లక్షలు వెచ్చించి అధునా తనంగా తీర్చిదిద్దామని, అయితే వివిధ కార్యక్రమాల సందర్భంగా పెద్ద పెద్ద స్పీక ర్లను నిర్వాహకులు వాడుతున్నందున సౌండ్ సిస్టంలో కొంత సమస్య వస్తున్నా దన్నారు. టౌన్‌హాల్‌లో దోమల నివార ణకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సందర్శకుల సౌకర్యం కోసం పాలక వర్గం ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు.

క్యాప్‌కు సిఎం మామ విరాళం!

నెల్లూరు కొండాయపాళెం గేటు వద్ద ఎస్పీ రమణకుమార్ నెలకొల్పిన క్యాప్ సంస్థకు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి మామ, బెంగుళూరులో స్థిరపడ్డ ఆర్ఆర్ గ్రూపు హోటళ్ల అధినేత కరవళ్ల వెంకట రమణారెడ్డి మూడు లక్షల రూపాయలు విరాళం అందిం చారు. దీనికి ముందు బోడిగాడితోటలో సమాధులనే ఆవాసంగా చేసుకొని జీవి స్తున్న వారిని స్వయంగా చూసి చలించి పోయారు. ఈ ప్రాంతీయులకు ముఖ్య మంత్రితో మాట్లాడి ఇళ్ల స్థలాలు ఇప్పిం చను తనవంతు కృషి చేస్తానని రమణా రెడ్డి స్పష్టం చేశారు.

సర్వేపల్లి శ్రేయ గళానికి బహుమతి!

దూరదర్శన్ సప్తగిరి ఛానల్ నిర్వ హించిన 'చిరు స్వరమ్' సంగీత పోటీల్లో సర్వేపల్లి శ్రేయ విజేతగా నిలిచింది. ఈ శాస్త్రీయ సంగీత పోటీని గత కొన్ని వారా లుగా సప్తగిరి ఛానల్ నిర్వహిస్తుంది. పలు రకాల ప్రస్థానాలను దాటి ప్రథమ బహు మతి పొంది నెల్లూరు పేరు నిలబెట్టింది శ్రేయ. ఈమె పొగతోటలో మంచి ఫిజీ షియన్‌గా పేరుగాంచిన డాక్టర్ సర్వేపల్లి అజయ్‌కుమార్ కుమార్తె. శ్రేయ సంగీ తంలోనే కాదు, చదువులోనూ సరస్వతి పుత్రిక. ఆమెకు మా అభినందనలు.

అర్బన్ బ్యాంకు వివరణ!

'జమీన్‌రైతు' ఏప్రెల్ 5వ తేది సం చిక జనవాణిలో అర్బన్ బ్యాంకులో అబం దర పేరిట వచ్చిన లేఖకు బ్యాంకు కార్య దర్శి ఎం.అనిత వివరణ పంపారు. అర్బన్ బ్యాంకులోని సేఫ్ లాకర్ గది రిజర్వు బ్యాంకు నియమ నిబంధనల ప్రకారం కట్టిందని ఖాతాదారులు ఇక్కడి లాకర్లలో దాచుకున్న నగదు, నగలపై ఆందోళన చెందాల్సి అవసరం లేదని స్పష్టం చేశారామె.

దువ్వూరు రామిరెడ్డి 117వ జయంతి సభ

దువ్వూరు రామిరెడ్డి విజ్ఞాన సమితి యాజమాన్యాన కవి కోకిల దువ్వూరు రామిరెడ్డి జయంతి సభ 20వ తేది సాయంత్రం టౌన్‌హాల్‌లో జరుగుతుంది. సీనియర్ న్యాయవాది పి.వి.రమణారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సభలో వాడ్రేవు చిన వీరభద్రుడు కవి కోకిల కవితా వైభ వం గూర్చి ఉపన్యసించి విజ్ఞాన సమితి చేసే సన్మానాన్ని స్వీకరిస్తారు. సభా ప్రారం భానికి ముందు సుప్రసిద్ధ శాస్త్రీయ సం గీత విద్వాంసురాలు జె.బాలార్క శిష్య బృందం భక్తి గీతాలాపన చేస్తుంది. సాహితీ అభిమానులను ఈ సభకు తరలి రమ్మంటున్నారు నిర్వాహకులు.

కాంగ్రెస్ × వైకాపా

ఆర్థిక మంత్రి ఆనం రామనారా యణరెడ్డి జగన్‌పై చేసిన తీవ్ర వ్యాఖ్య లతో జిల్లాలో వేడి రాజుకుంది. ఆయన విమర్శలను ఖండిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లావ్యాప్తంగా మంత్రి ఆనం దిష్టి బొమ్మను దగ్ధంచేసి, శవ యాత్ర నిర్వహిం చారు. వైఎస్ భిక్షతో పదవులు పొంది, ఆర్థికంగా ఎదిగిన ఆనం సోదరులు నేడు ప్లేటు ఫిరాయించారంటూ పలువురు వైకాపా నేతలు మండిపడ్డారు. దీనికి ప్రతిగా ఆనం అనుచరులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆనంకు మద్దతుగా, జగ



సూళ్లూరుపేటలో ఇందిరమ్మ కలలు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి. ప్రక్కన శాసనమండలి సభ్యుడు వాకాటి నారాయణరెడ్డి. రాష్ట్రమంత్రులు పితాని సత్యనారాయణ, బాలరాజు.

న్‌కు వ్యతిరేకంగా నిరసనలకు దిగారు. గాంధీబొమ్మ, విఆర్‌సి, కోవూరు, నెల్లూరు రూరల్‌లో జగన్ దిష్టిబొమ్మను తగుల బెట్టి నిరసన తెలపడంతో రెండు పార్టీల మధ్య విమర్శలు ప్రతివిమర్శలు, శవ యాత్రలు, దిష్టిబొమ్మల దగ్ధానికి తెర తీసి నట్లయ్యింది.

సదస్సులకు వచ్చిన అర్జీలు 65,990

జిల్లాలో ఇటీవల నిర్వహించిన రెవిన్యూ సదస్సులకు 65,990 అర్జీలు వచ్చాయి. మొత్తం 1193 గ్రామాల్లో ఈ సదస్సులు జరుగగా అధికంగా భూ సమ స్యలు, రేషన్ కార్డులు, రైతుల రుణాలు, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర సమ స్యలపై ఈ అర్జీలు వచ్చినట్లు అధికా రులు ప్రకటించారు. ఇప్పటికే 40వేలు అర్జీలను పరిష్కరించామని, మిగతా 25 వేల అర్జీలను 90 రోజుల్లో పరిష్కరించ నున్నట్లు జాయింట్ కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు.

కమ్యూనిస్టులు పోరాట యోధులు

కుటుంబాన్ని వదులుకొని ప్రజల కోసం, వారి హక్కుల కోసం ఉద్యమాలు నడిపిన కమ్యూనిస్టులు పోరాట యోధు లని సిపిఎం సీనియర్ నేత జక్కా వెం కయ్య కొనియాడారు. ఇటీవల టౌన్ హాల్ రీడింగ్ రూమ్‌లో జరిగిన అమర వీరులు – పోరాట యోధులు అనే పుస్తకా విష్కరణలో పాల్గొని ప్రసంగించారు. భూస్వాములు, జమీందారులు హరిజన, గిరిజన వర్గాలను హీనంగా చూస్తుంటే వారికి అండగా నిలబడడంతోపాటు భూమి కోసం, భుక్తి కోసం, సాంఘిక అసమానతలు తొలగించేందుకు కమ్యూ నిస్టు పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసిందని గుర్తు చేశారు.

దారి దోపిడీ ముఠా అరెస్టు!

జాతీయ రహదారిపై మహిళా వేషాలతో నిలబడి దోపిడీకి పాల్పడు తున్న దొంగల ముఠాను పోలీసులు పట్టు కొన్నారు. ఈ ముఠా గత కొంతకాలంగా వివిధ ప్రాంతాలలో సంచరిస్తూ రాత్రి వేళ ఆడ వేషాల్లో నిలబడి లారీ డ్రైవ ర్లను ఆకర్షించి అనంతరం దాడిచేసి దోపిడీ చేసేది. పలువురు లారీ డ్రైవర్లు వారి బారినపడ్డారు. దీనిపై పలు ఫిర్యా దులు పోలీసులకు అందడంతో నిఘా వుంచిన వారు ఏప్రెల్ 11న వెంకటేశ్వర పురం వద్ద పట్టుకొన్నారు. రూరల్ సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్ఐ వెంకట్రావు వీరి వివ రాలు తెలియజేశారు.

పోలీస్ సంక్షేమ వెబ్‌సైట్ ప్రారంభం

పోలీస్ అధికారుల సంఘం ఆధ్వ ర్యంలో నూతనంగా వెబ్‌సైట్‌ను రూపొం దించారు. ఇందులో పోలీస్ సిబ్బంది సం క్షేమం, ప్రభుత్వ రాయితీలు, ప్రయోజ నాలు, వైద్య సదుపాయాలు, పిల్లల విద్యకు సంబంధించిన పూర్తి సమాచా రాన్ని పొందుపరిచారు. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఎస్పీ రమణ కుమార్ ఈ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దీని

కొరవ 14వ పేజీలో

రెడ్డి వధువు కావలెను
హైదరాబాద్‌లో స్థిరపడిన
30+ సంవత్సరముల అందమైన
వరుని కొరకు
email: enukondar@gmail.com
సెల్ : 90009 55729
సంప్రదించగలరు.

అద్దెకు భవనము
నెల్లూరు పాగతోట నందు
విశాలమైన గదులతో భవనము
అద్దెకు లభించును.
సూపర్ స్పెషాలిటీ క్లినిక్‌లకు,
ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు,
బ్యాంకులకు అనుకూలము.
ఆసక్తి కలవారు వెంటనే
సంప్రదించగలరు.
సెల్ : 98495 37495

వజ్రం - బంగారం - వెండి
ఫ్యాక్టరీ అవుట్‌లెట్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై*
తరుగు 6% నుండి - కూలి లేదు.
వెండి వస్తువులపై*
తరుగులేదు - కూలిలేదు.
డైమండ్స్ పై 10% తగ్గింపు*
*T&C Apply
గోల్డ్ ప్యాలెస్
ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

సిల్వర్ ఫ్యాక్టరీ అవుట్‌లెట్
925 STERLING SILVER*
EXPORT QUALITY
వెండి వస్తువులపై*
తరుగు లేదు, కూలి లేదు.
*T&C Apply
సిల్వర్ ప్లాజా
EXCLUSIVE SILVER SHOW ROOM
(A Unit of Gold Palace)
ఆచారివీధి, హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీస్ సెంటర్, నెల్లూరు.
ఫోన్: 2331132, 2331121

పాశ్చాత్య వ్యామోహం పెరిగి పోతోంది!

ఉగాది ఉత్సవంలో వెంకయ్యనాయుడు ఆవేదన



దేశంలో పాశ్చాత్య వ్యామోహం పెరిగి పోతున్నదని, దీని ద్వారా దేశ సంస్కృతీ, సాంప్రదాయాలు మరచి పోతున్నారని బిజెపి జాతీయ నేత ముప్పవరపు వెంకయ్య నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో జరిగిన ఉగాది ఉత్సవంలో ఆయన మాట్లాడారు. భారతీయ సంస్కృతి చాలా గొప్పది. దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెలుగు భాషను సరళంగా, సామాన్యుడికి అర్థమయ్యేరీతిలో రూపొందించేలా తెలుగు భాషా సంఘం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోరే వారు తెలుగు భాషపై పట్టు ఉండి ఖచ్చితంగా తెలుగు మాట్లాడే వారై ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం రూపొందించాలన్నారు. దేశంలో అతివలపై జరుగుతున్న అత్యాచారాలు, సమాజంలో అసాంఘిక కార్యక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలంతా సంఘటితం కావాలన్నారు. ఈ సందర్భంగా రచయిత, వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగి పెరుగు రామకృష్ణ రచించిన పూలమ్మిన ఊరు పుస్తకాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. గాయకుడు, రచయిత కూడా అయిన గంగాధర్ శాస్త్రి ఉగాది పండుగ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఒంగోలు ఎమ్పీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, పొగాకు బోర్డు ఛైర్మన్ గోపాల్, స్వర్ణభారత్ ట్రస్ట్ సిఇఓ శరత్, డైరక్టర్ పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎసిబి డిఎస్పీకి మహోన్నత సేవా పతకం!

నిశ్శబ్దంగా పనిచేస్తాడు



ఈ మధ్య వరుసబెట్టి పరిశ్రమల శాఖ, ఆర్టీఏ, ట్రెజరీ శాఖలపై దాడులు చేసి కలకలం రేపిన నెల్లూరు ఎసిబి డిఎస్పీ జె.భాస్కరరావును ఉగాది పండుగను పురస్కరించుకొని పోలీసు శాఖలో పనిచేసే అధికారులకిచ్చే మహోన్నత సేవా పతకానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. భాస్కర్‌రావు దడబడల అధికారి కాదు. నిశ్శబ్దంగా తన పని తాను చేసుకపోయే అధికారి. 1985లో పోలీస్‌శాఖలో ఎస్ఐగా చేరిన ఆయన సర్వీసులో ఎక్కువ కాలంగా ఎసిబిలోనే పనిచేయడం విశేషం. 1998, 2004 సంవత్సరాలలో కూడా ఈయన ఉత్తమ సేవా పతకాలు అందుకొన్న అధికారి. 2007లో గుంటూరు సిఐగా పనిచేస్తున్నప్పుడు ఇండియన్ పోలీస్ మెడల్ పొందారు. ఈ మధ్య అక్రమ మద్యం వ్యాపారం వెనుక వున్న ఎక్సైజ్, పోలీస్ అధికారులతోపాటు బినామీలు, బ్రోకర్ల పేర్లు వెలికి తీయడంలో భాస్కర్‌రావు బాగా కష్టపడ్డారని చెప్పొచ్చు. ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా విధులు నిర్వహిస్తానని అవార్డు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భాస్కర్‌రావు స్పష్టం చేశారు.

కొండారెడ్డికి ఉగాది పురస్కారం!



రమాదీక్షిత్ చేతులమీదుగా అవార్డు అందుకొంటున్న డాక్టర్ కొండారెడ్డి.

నెల్లూరులో చేయి తిరిగిన దంత వైద్యులు డాక్టర్ జి.కొండారెడ్డికి అత్యున్నత ఉగాది పురస్కారం లభించింది. న్యూఢిల్లీలోని తెలుగు కళా సంఘం ఉగాది పండుగను పురస్కరించుకొని దేశంలోని పలువురు విశిష్ట ప్రముఖులను వారి సేవలను గుర్తించి సన్మానించడం ఆనవాయితీ. నెల్లూరులో దంత వైద్యునిగా డాక్టర్ కొండారెడ్డి చేసిన సేవలను గుర్తించి సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ రావాల్సి ఉండగా అనారోగ్య కారణాల వల్ల ఆమె రాలేదు. ఆమె చెల్లెలు ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు రమాదీక్షిత్ చేతులమీదుగా ఈ అవార్డును డాక్టర్ కొండారెడ్డి అందుకొన్నారు. అనంతరం ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీలోని కాంగ్రెస్ నాయకులు నంది ఎల్లయ్య, మల్లు రవి, కార్యక్రమ నిర్వాహకురాలు పద్మజ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణంలో

సిటీ ఎమ్మెల్యే మనుషుల దోపిడీ!

తెలుగు తమ్ముళ్ల విమర్శ



సమావేశంలో మాట్లాడుతున్న కిలారి వెంకటస్వామి నాయుడు.

నెల్లూరు నగరంలో కోట్లాది రూపాయలు వెచ్చించి వేస్తున్న రోడ్ల నిర్మాణపు కాంట్రాక్టులను సిటీ ఎమ్మెల్యే శ్రీధర్ కృష్ణారెడ్డి తన కొడుకు, అన్న కొడుకు పేరిట పొంది నాసిరకంగా రోడ్లు వేస్తూ దోచుకొంటున్నారని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కిలారి వెంకట స్వామి నాయుడు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో 10వ తేది విలేకరులతో మాట్లాడారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో 150 మందికి పైగా కాంట్రాక్టర్లు ఉంటే కేవలం ముగ్గురు, నలుగురు మాత్రమే కోట్లాది రూపాయల పనులు చేస్తున్నారన్నారు. ఇందులో 70 శాతం పనులు ముంగమూరు కొడుకు, అన్న కొడుకు శ్రీహరి బినామీ కాంట్రాక్టర్‌గా నాసిరకం పనులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. దీనికి ట్రంకురోడ్డు పనే చక్కని ఉదాహరణ అన్నారు. నాసిరకంగా వేస్తున్న రోడ్లపై జిల్లా కలెక్టర్ స్పందించాలని లేకుంటే ఈ విషయమై తెలుగుదేశం పార్టీ ఉద్యమిస్తుందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పడవల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

షిర్డి సాయిబాబా

జన్మదిన శ్రీరామనవమి ఉత్సవాలు!



నెల్లూరు గాంధీనగర్‌లోని షిర్డి సాయిబాబా మందిరంలో ఈ నెల 19వ తేది నుండి 21 వ తేది వరకు షిర్డి సాయిబాబా జన్మదిన, శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతినిత్యం ఉదయం 7 గంటలకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, మధ్యాహ్నం 12 గంటల నుండి సామూహిక అష్టోత్తర నామపూజలు జరుగుతున్నాయి. ప్రతి రోజూ సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. కార్యక్రమాలు విజయవంతమయ్యేందుకు మందిర ఛైర్మన్ మన్నెం అమర్‌నాథ్‌రెడ్డి బాగా శ్రమించారు.

రైతులకు ఉపయోగపడేలా రైతు చైతన్య యాత్రలు

సమీక్షా సమావేశంలో డిఆర్వో రామిరెడ్డి

జిల్లాలో ఏప్రెల్ 22 నుంచి మే 5వరకు నిర్వహించనున్న రైతు చైతన్య యాత్రలను రైతులకు ఉపయోగపడేలా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.రామిరెడ్డి సూచించారు. రైతు చైతన్య యాత్రల నిర్వహణ, తదితర అంశాలపై ఇటీవల ఆయన స్థానిక గోల్డెన్ జూబ్లీ హాల్‌లో వ్యవసాయాధికారులు, వివిధ మండలాల అధికారులు, ఆదర్శ రైతులతో సమావేశం నిర్వహించారు. గతంలో జరిగిన రైతు చైతన్య యాత్రల వలన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వచ్చిన విమర్శలను దృష్టిలో వుంచుకొని అధికారులు వీటిని సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎవరి కోసం అయితే ఈ యాత్రలను నిర్వహిస్తున్నామో ఆ రైతులకు ఇవి ఉపయోగపడాలన్నారు. ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. అందుకోసం ఈ యాత్రలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించడంతోపాటు కౌలు రైతులకు అందిస్తున్న రుణాలు, సబ్సిడీలు, వడ్డీలేని రుణాలు, పావలా వడ్డీ రుణాలు, బిందు సేద్యం, సూక్ష్మ సేద్యం, శ్రీవరి సాగు తదితర వాటి గురించి రైతులకు అర్థమయ్యేలా వివరించేందుకు రైతు చైతన్య యాత్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ యాత్రలను ఊకదంపుడు ఉపన్యాసాలకు పరిమితం చేయకుండా రైతులకు మేలు జరిగేలా చూడాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరక్టర్ సుబ్బారావు మండల వ్యవసాయ అధికారులకు చురకలు అంటించారు. రైతులతో ముఖాముఖి సమావేశాలు, ఈ యాత్రల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పది వాల్‌పోస్టర్లను గ్రామాలలో అతికించాలన్నారు.

అమ్మ హస్తంపై విస్తృత ప్రచారం!

రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రవేశపెట్టిన "అమ్మ హస్తం" పథకం గురించి గ్రామాల్లో ప్రచారం, ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. వాస్తవానికి ఉగాది నుండి ఈ పథకం ద్వారా రేషన్ షాపుల్లో తొమ్మిది రకాల సరుకులు 185 రూపాయలకే అందించాలి. కానీ జిల్లాకు సరుకులు అందకపోవడంతో పథకం ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఈ నెల 16వ తేదీన జిల్లాలో మంత్రి ప్రారంభించగా మండల స్థాయిలో 17 నుంచి 24వ తేదీ వరకు అమ్మ హస్తంపై ప్రచారం చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలు ప్రకటించే సమయంలో చూపే అత్యుత్సాహం వాటి అమలు విషయంలో చూపించరు. అధికారులు, ప్రజాప్రతినిధులందరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రేషన్ షాపులకు సరుకులు అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. సరుకులు అందకపోతే అధికారులు సమన్వయం చేసుకుని దిగుమతి చేసుకోవాలి. తొమ్మిది రకాల సరుకులు జిల్లాకు చేరకపోవడంతో ఈ లోపల పథకం పట్ల ప్రచారం, అవగాహన కల్పించేందుకు అధికార యంత్రాంగం నిర్ణయించింది. రెవిన్యూ డివిజన్ల అధికారుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. ఇదిలా వుండగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు కూడా గ్రామాలకు వెళుతున్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక ఈ సంవత్సరం నుంచి అమలు చేయనుండడంతో సంక్షేమ శాఖల సహకారంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు.

ఉగాది మరియు శ్రీరామనవమి శుభాకాంక్షలు



మనసున్న మంచి మనిషి, మాకత్యంత ఆత్మీయులు

మా ప్రియతమ నాయకులు, శాసన మండలి సభ్యులు

శ్రీ వాకాటి నారాయణరెడ్డి గారికి

నెల్లూరు జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులకు,

కార్యకర్తలకు, అభిమానులకు

మా హృదయపూర్వక ఉగాది మరియు శ్రీరామనవమి

శుభాకాంక్షలు.

కృతజ్ఞతాభివందనములు

నెల్లూరు జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల,

సమగ్ర సోమశిలకు రూ.785 కోట్ల నిధులు,

సూళ్లూరుపేట పట్టణ ప్రజల దాహార్తి తీర్చను రూ.75కోట్లు

మొదలగు పథకములకు విరివిగా వందలకోట్ల నిధులను

మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బంగారు బాట వేసిన

ముఖ్యమంత్రి వర్యులు

శ్రీ నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి గారికి

మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

సూళ్ళూరుపేట నియోజకవర్గ

కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు



ఉగాది పండుగను పురస్కరించుకొని నెల్లూరులోని హరివిల్లు క్రియేషన్స్ తరపున కవి, రచయిత యేటూరు నాగేంద్రరావును సన్మానిస్తున్న రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ కార్యదర్శి అమరావతి కృష్ణారెడ్డి. ప్రక్కన ఎస్ఆర్‌కె.స్కూల్ దిలీప్‌కుమార్, దోర్నాల హరిబాబు, డాక్టర్ ఈదూరు సుధాకర్ తదితరులు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే విద్యుత్ కష్టాలు!

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శ

రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ కుప్పకూలడానికి రాష్ట్ర ప్రభుత్వమే కారణమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా టిడిపి ఆధ్వర్యంలో నెల్లూరులో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. ప్రజలు వివిధ సమస్యలతో సతమతం అవుతుంటే పట్టించుకోకుండా ప్రభుత్వ పాలకులు ఎవరి వ్యాపకాల్లో వారు బిజీగా వున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వుండగా విద్యుత్ విధానాలపై రోజు అధికారులతో చర్చించేవారన్నారు. నేడు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఏమంత్రి, ఏ ఎమ్మెల్యే బయటకు పోతున్నారా! అంటూ లెక్కలు వేసుకొంటున్నారని ఎద్దేవా చేశారు. గాలిమరల



ద్వారా తమిళనాడు ప్రభుత్వం 500 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నాదని, సూర్యరశ్మి ద్వారా గుజరాత్ ప్రభుత్వం 600 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుండగా మన రాష్ట్రంలో మాత్రం ఈ రెండు పద్ధతుల ద్వారా స్వల్పంగా విద్యుత్ ఉత్పత్తి చేయడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అభివృద్ధిలో బీహార్ రాష్ట్రం ఒకప్పుడు చిట్టచివర వుండేదని, ఇప్పుడు బీహార్ అభివృద్ధి పథంలో వుంటూ మనరాష్ట్రం తిరోగమనంలో వుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు పెరగడానికి కారణం ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదన్నారు.


దుంపవారిపల్లె దుంప తెగుతోంది!


రహదారి అధ్వాన్నంగా మారడం, బస్సు సౌకర్యం లేకపోవడంతో ఉదయగిరి రూరల్ మండలం దుంపవారిపల్లి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి నుంచి మూడు కిలోమీటర్ల దూరం వున్న ఈ గ్రామంలోకి పోయే రోడ్డు పూర్తిగా ధ్వంసమైపోయి వుంది. తూతూ మంత్రంగా రోడ్డువేయడంతో అది మూణ్ణాళ్ల ముచ్చటగానే మిగిలింది. రాళ్లులేచిపోయి, గుంటల మిట్టలుగా వున్న ఈ మార్గంలో నడిచేందుకు వీలులేని పరిస్థితి ఎదురౌతోంది ఈ ప్రాంతం వారికి. ఇక బస్సు సౌకర్యం లేకపోవడంతో చుట్టుప్రక్కల ప్రాంతాలకు వెళ్లాలంటే గ్రామస్తులు పడరాని పాట్లు పడుతున్నారు. అరకొరగా తిరుగుతున్న ఆటోలపైనా ఆధారపడాల్సి వస్తోంది. అత్యవసరవేళ వైద్యచికిత్స కోసం ఆస్పత్రికి వెళ్లాలన్నా, 108 వాహనం గ్రామంలోకి రాలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని రహదారికి మరమ్మత్తులు చేయడంతోపాటు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుకొంటున్నారు.

● వేనాడు దర్గా హుండీకి అధికారుల సీల్!


ఈ పని ఎప్పుడో చేయాల్సింది!

వేనాడు దర్గాకు అధికసంఖ్యలో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. విరివిగా విరాళాలు హుండీలో వేస్తుంటారు. ఇలా వచ్చిన ఆదాయాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని చాలాకాలంగా ఆరోపణలు వస్తున్నాయి. స్థానికులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆలస్యంగా స్పందించిన అధికారులు దర్గాలోని హుండీలకు సీల్ వేశారు. దర్గాకు కమిటీ అంటూ లేకపోవడంతో రాజకీయ అండదండలతో కొందరు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ భక్తులు హుండీలో వేసే కానుకలు దిగమింగేస్తున్నారు. లక్షలాది రూపాయలు ఈ విధంగా దుర్వినియోగం జరిగినట్లు సమాచారం. గ్రామస్తులు జాయింట్ కలెక్టర్ లక్ష్మీకాంతంకు ఫిర్యాదు చేశారు. దీనిపై జెసి, గూడూరు సబ్‌కలెక్టర్, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో వక్ఫ్‌బోర్డు అధికారులతో కలసి దర్గాకు వెళ్లి ఐదు హుండీలకు సీల్ వేశారు. దాదాపు మూడేళ్ల నుండి కోటి రూపాయలకుపైగా దుర్వినియోగం జరిగిందని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు విచారణ జరిపారు. దుకాణాలకు అనధికారంగా వేలం నిర్వహించి 10లక్షల రూపాయలు స్వాహా చేయడంపైనా అధికారులు దృష్టిసారించారు. అధికారులు విచారణకు వచ్చారని తెలుసుకొన్న సూత్రధారులు గ్రామం నుంచి జారుకొన్నట్లు సమాచారం.









ఘనంగా ముత్యాలమ్మ జాతర!

వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు ముత్యాలమ్మ జాతర వేడుకగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో తూర్పుకనుపూరు జన సంద్రంగా మారింది. ఏప్రెల్ 2న ప్రారంభమైన ఈ జాతరను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. 3వతేదిన యార, గురునాధస్వామి, అంకమ్మ దేవతల గ్రామోత్సవం, గొల్ల వేడుకలు వైభవంగా జరిగాయి. 4వ తేది రాత్రి సత్తిపోలేరమ్మ, అంకమ్మ, సిద్దయ్య, పరశురాముడి విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. గాండ్ల కులస్తులు పోలేరమ్మకు ప్రత్యేకపూజలు జరిపారు. అప్పటికప్పుడు కల్లు గీసి దానిని అమ్మకు నైవేద్యంగా సమర్పించారు. ఉత్సవాల చివరి రోజైన 5వతేది శుక్రవారం నాడు ప్రక్కరాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకొన్నారు. ఉత్సవకమిటి సభ్యులు వరిదిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, జనార్ధన్, సురేష్‌రెడ్డి, దువ్వూరు మోహన్‌రెడ్డి, మూర్తి మోహనయ్య, అన్నాడి మల్లిఖార్జున్, దువ్వూరు రామచంద్రారెడ్డి, నాగిశెట్టి రేణుక, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ రవీంద్రరెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆవుల వెంకటేశ్వర్లు, మాజీ ట్రస్టీలు సింహాద్రి మనోహర్, నాగరాజు తహశీల్దార్ ఉమాదేవి తదితరులు పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. డిఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో రూరల్ సిఐ వేమారెడ్డి, ఎస్ఐ దశరధరామయ్యలు బందోబస్తు నిర్వహించారు.

కావలి అభివృద్ధిపై దృష్టి పెట్టండి!

కావలి మనిసిపాలిటీ అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించాలని స్థానిక శాసనసభ్యుడు బీద మస్తాన్‌రావు సూచించారు. పురపాలక పరిధిలో జరుగుతున్న వివిధ పనులు, ఏ దశలో వున్నాయి తదితర అంశాలపై అధికారులతో ఇటీవల చర్చించారు. నాణ్యతలో రాజీ లేకుండా పనులు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనులు పాట్లు మరోసారి జరగకుండా తగిన జాగ్రత్తగా వ్యవహరించాలని మునిసిపల్ అధికారులను సుతిమెత్తగా మందలించారు. వివిధ పనుల క్రింద ఖర్చు చేస్తున్న నిధుల వివరాలను ఈ సందర్భంగా క్షుణ్ణంగా పరిశీలించి చర్చించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, డిఇ శ్రీరామ్, ఎఇ శ్రీనివాసులు, అహ్మదుల్లాఖాన్, దశయ్య తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ అధికారులకు బీద సలహా

సకాలంలో పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షణ జరపాలన్నారు. సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ ద్వారా ప్రజలకు అవసరాలకు తగిన నీటిని అందించేలా అన్ని చర్యలు చేపట్టాలని సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఇపిఎఫ్ సకాలంలో చెల్లించనందున మునిసిపాలిటీపై అదనపు భారం పడడంతోపాటు కార్మికుల జీతాల నుండి వసూలు చేసిన సొమ్ము సకాలంలోవారి ఖాతాలకు జమకాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి పొర

జగన్ విడుదల కోరుతూ ప్రార్ధనలు

వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జగన్ త్వరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ ఉదయగిరి పట్టణంలో మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. స్థానిక ఖాన్‌సాహెబ్ దర్గాలో మైనార్జీ సెల్ అధ్యక్షుడు మునీర్ సిద్ధిఖ్, సాగర్, అంజు, ఖాసిం, దస్తగిరిబాబు తదితరులు పాల్గొని జగన్ జైలు నుంచి విడుదల కావాలని ప్రార్థించారు.

ఉదయగిరిలో వర్షం రైతుల మోముల్లో హర్షం

ఎండలు భగభగమని మండుతుండడం, త్రాగునీటికి, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ముఖ్యంగా మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ప్రాంతంలో ఈ సమస్య అధికంగా వుంటోంది. దీనికి తోడు కరెంటు కోతలతో ప్రజలు సతమతం అవుతున్నారు. ఈ పరిస్థితులలో కాస్తంత కరుణచూపాడు వరుణుడు. ఏప్రెల్ 5వతేదిన భానుడి ప్రతాపాన్ని కొంచెం తగ్గించేలా ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఉన్నట్లుండి వర్షం కురవడంతో ఉదయగిరి ప్రాంత ప్రజలు ముఖ్యంగా రైతుల కళ్లలో ఆనందం వ్యక్తమయ్యింది. మండల పరిధిలో గల నిమ్మ, బత్తాయి, మామిడి తోటల రైతులు ఈ వర్షంతో కొంత మేలైనా జరుగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పంచమ వర్ధంతి



జననం
03-08-1942

మరణం
26-04-2008

కీ॥శే॥ కసివరాజు సత్యనారాయణరావు గారు
Asst.Dir.of Agri. (Retd)

ఈ లోకం నుండి అర్ధాంతరంగా నిష్క్రమించిన
మిమ్మల్ని సదా స్మరించుకుంటూ...

భార్య
కసవరాజు వేంకట పార్వతి

కుమారులు - కోడళ్లు
కసివరాజు వేంకట రమణారావు - గంగాభవాని
కసివరాజు వేంకట సుబ్రహ్మణ్యం - జయలక్ష్మి

అల్లుడు - కుమార్తె
పోతరాజు రమేష్‌బాబు - వేంకట లలితకుమారి

మనుమలు - మనవరాలు
కృష్ణప్రదీప్, ప్రణయ్‌కుమార్, లక్ష్మీహిమజ, శ్రేయస్, సుమన్, శ్రీకర్



స్వర్గీయ చింతం రామచంద్రారెడ్డి గారు
గౌరవరం, కావలి మండలం.
మరణం : 05-04-2013

శ్రద్ధాంజలి

మమతానురాగాల అమృతమూర్తి
మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన తేజోమూర్తి

శ్రీ చింతం రామచంద్రారెడ్డి గారు

తేది 05-04-2013 శుక్రవారం నాడు స్వర్గస్తులైనారు.
వారి ఆత్మకు శాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కుమారుడు : చింతం బాబులీరెడ్డి
కావలి మండలం అధ్యక్షుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
గౌరవరం. సెల్: 94407 27428

● గూడూరు తల్లీకూతుళ్ల

మరణం వెనుక ఎన్నో అనుమానాలు!

గూడూరు పట్టణంలో ఇటీవల తల్లీకూతుళ్ల శవాలు బయటపడిన విషయం కలకలం రేపుతోంది. వీరిని ఎవరైనా హత్య చేశారా? లేక మరేదైనా కారణమా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చిట్టమూరు మండలం యాకసిరి ప్రాంతానికి చెందిన గంటిపల్లి విమలమ్మ వాకాడు మండలంలో ఎఎన్‌ఎంగా పనిచేస్తూ 1992లో ఉద్యోగ విరమణ చేసింది. ఆనాటి నుంచి కూతురు రాణితో గూడూరులో నివసిస్తోంది. ఆమె కొడుకు కమలాకర్ తిరుపతి ఎస్వీబిసి ఛానల్‌లో పని చేస్తున్నాడు. చాలా కాలం క్రిందట క్రైస్తవ మతాన్ని స్వీకరించారు వీళ్లు. కమలాకర్ వీరిని తనతోపాటు తిరుపతికి తీసుకపోకుండా ఇక్కడే వుంచడంపైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హిందూ ధార్మిక సంస్థలో పనిచేస్తున్న తాను అన్యమతస్తుడని తెలిస్తే ఉద్యోగానికి ఎక్కడ ఎసరు వస్తుందోనని అనుమానించి కుటుంబానికి దూరంగా వుంటున్నాడన్న ఆరోపణలు వస్తున్నాయి.

పోలీసులే నిగ్గు తేల్చాల్సి వుంది

పట్టణంలో నివసిస్తున్న ఇంట్లో తల్లీకూతుళ్ల మృతదేహాలు లభ్యం కావడం సంచలనం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు తాపీగా ఘటనా స్థలానికి రావడం, లోతైన దర్యాప్తు ఇప్పటివరకు జరపకపోవడంపైనా ఆరోపణలు వస్తున్నాయి. మృతి చెందిన విమలమ్మ బ్యాంకు ఖాతాలో వుండాల్సిన నగదు మాయం కావడం, డిసెంబర్ నుంచి కుటుంబసభ్యుల బాగోగులు పట్టించుకోకుండా వున్న కుమారుడు కమలాకర్ వ్యవహారంపైనా అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అలాగే ఈ కుటుంబం నివసించేచోట క్రింది పోర్షన్‌లో వుండే ఒక హోమియో డాక్టర్‌పైనా సందేహాలు వ్యక్తమౌతున్నాయి. ఈ తల్లీకూతుళ్ల మరణంపై లోతైన దర్యాప్తు జరిపితే తప్ప అసలు విషయం బయటపడదని, ఆ దిశగా పోలీసులు కృషి చేసి నిజాలు నిగ్గు తేల్చాలని పట్టణ ప్రజలు కోరుకొంటున్నారు.

ఆనం సోదరులు విశ్వాస ఘాతకులు!

దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వల్ల పదవులు పొంది రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగిన ఆనం సోదరులు విశ్వాసఘాతకులని కావలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. జగన్‌పై

కావలిలో ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శ

ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకపడిన నేపథ్యంలో ఆయన తీవ్రంగా స్పందించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వైఎస్ మరణం తర్వాత జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని సంతకాల సేకరణను ముందుండి నడిపించింది రామనారాయణరెడ్డేనన్నారు. ఆ తర్వాత జగన్‌ను ముఖ్యమంత్రి చేయకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారన్నారు. అలాంటి ఆనం సోదరులు ప్లేటు ఫిరాయించి ముఖ్యమంత్రిగా పని చేసిన రోశయ్యను, ప్రస్తుత ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డిని పొగుడుతూ తమ పబ్బం గడుపుకొంటున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. అవినీతిలో ఆనం సోదరులను మించినవారు లేరన్నారు. జగన్‌ను విమర్శించి అధిష్టానం వద్ద మెప్పుపొంది ముఖ్యమంత్రి కావాలని ఆనం కలలు కంటున్నాడని, అందుకే వైఎస్ కుటుంబంపై దారుణంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని ఆనం సోదరులకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి!

వాడవాడలా రాజ్యాంగ నిర్మాతకు జోహార్లు



కావలిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిఎస్పీ ఇందిర.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 123వ జయంతి వేడుకలు కావలి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఘనంగా జరిగాయి. కావలి పట్టణంలోని తుమ్మలపెంట రోడ్డు సెంటర్‌లో మాజీ కౌన్సిలర్ ఆత్మకూరు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిఎస్పీ ఇందిర పాల్గొని అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. దళితులందరూ కలసికట్టుగా ఉద్యమించాలని, హక్కుల కోసం పోరాడాలన్నారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 25 మందికిపైగా యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అలాగే బోగోలు పంచాయితీ పరిధిలోనూ ఈ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు శ్యాం సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, జాకబ్, మాధవరావు, రామకృష్ణ, పాపయ్య తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

కావలి బంద్ విజయవంతం

విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు ఏప్రెల్ 11న చేపట్టిన బంద్ కావలిలో విజయవంతమైంది. వైకాపా ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటల నుంచే బంద్ నిర్వహించారు. కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ ఎదుట ఆందోళన చేపట్టారు. వీరిని పోలీసులు అరెస్టు చేసి ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు బంద్ చేశారు. శాసనసభ్యుడు బీద మస్తాన్‌రావు పట్టణంలో కలియతిరిగి బంద్‌ను పర్యవేక్షించారు. పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులను అరెస్టు చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. మొత్తం మీద ప్రశాంతంగా బంద్

అన్ని పార్టీలు కలసి చేపట్టాయి మరి

జరగడంతో పట్టణ ప్రజలు, వ్యాపారులు ఊపిరి పీల్చుకొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేత శ్రీరాములు, మలిశెట్టి వెంకటేశ్వర్లు, తటపర్తి వాసు, ఆత్మకూరు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచలకోనలో భక్తుల పాట్లు!

స్నానాలకు నీళ్లు లేవు

తెలుగు సంవత్సరాదియైన ఉగాది నాడు దైవదర్శనానికి పెంచలకోన పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులు అధికారుల తీరు కారణంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నాం అని చెప్పుకొనే అధికారుల మాటలు ఆచరణలో లేవన్న సత్యం మరోమారు నృసింహస్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అర్థమయ్యింది. ఉగాది పండుగ నాడు తెల్లవారుజామున దైవ దర్శనం చేసుకోదలచిన భక్తులు పెంచలకోనలో రాత్రి బస చేశారు. వీరు ఉదయాన్నే స్నానాలకు సిద్ధంకాగా కొళాయిల్లో చుక్కనీరు రాలేదు. పుష్కరిణిలో అయినా మునిగి దర్శనానికి వెళ్లొచ్చని భావించిన భక్తులకు అక్కడా నిరాశ ఎదురయ్యింది. కోనేరంతా నీళ్లు లేక ఎండిపోయి వుండడంతో భక్తులు ఆశ్చర్యపోయారు. దీంతో భక్తులు తమ బాధలు చెప్పుకొనేందుకు కార్యనిర్వహణాధికారి వద్దకు వెళ్లగా ఆయన ఎక్కడ వున్నాడో తెలియని పరిస్థితి ఏర్పడింది. దీంతో దూర ప్రాంతాల నుంచి నృసింహుని దర్శనానికి వచ్చిన భక్తులు ఆలయ అధికారులను తిట్టినతిట్టు తిట్టకుండా తిట్టారు. దీనికి అధికారులు ఏమని సమాధానమిస్తారో?

రైల్వే గార్డ్ శ్యాంసుధాకర్‌కు సన్మానం!

పలు సంస్థల నిర్వాహకునిగా ప్రత్యేక గుర్తింపు



శ్యాంసుధాకర్‌ను సన్మానిస్తున్న కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి.

రైల్వే గార్డుగా పని చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన శ్యాంసుధాకర్‌ను ఇటీవల కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి సన్మానించారు. బిట్రగుంటలో జరిగిన కార్యక్రమంలో మంత్రి చేతుల మీదుగా సన్మానం అందుకొన్న శ్యాంసుధాకర్‌కు సేవా కార్యక్రమాల నిర్వాహకునిగా, ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వాహకునిగా, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సమస్యలపై పోరాడే వ్యక్తిగానేకాక కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరుడిగా పేరుంది. ఇటీవల కొంతకాలంగా దూరంగా మసలుతున్న ఆయన్ను విష్ణువర్ధన్‌రెడ్డి స్వయంగా పిలిచి కేంద్ర మంత్రి చేత సన్మానం జరిపించడం చర్చనీయాంశమయ్యింది. ఉద్యోగ విరమణ చేసిన తర్వాత మరింతగా వివిధ కార్యక్రమాలు, సంఘాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న శ్యాంసుధాకర్ విజయవాడ డివిజన్ పరిధిలో ఉద్యోగ విరమణ తర్వాత కేంద్రమంత్రిచే సన్మానించుకొన్న మొదటి వ్యక్తి.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

స్వర్ణముఖి నది నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని గూడూరు సబ్‌కలెక్టర్ నివాస్ హెచ్చరించారు. ఇటీవల నాయుడుపేట మండలంలో పర్యటించిన ఆయన ఇసుకను త్రవ్వి తరలిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు ఉద్దేశించి మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ట్రాక్టర్లు, జెసిబిల సహాయంతో అక్రమంగా త్రవ్వి తరలిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు వాహనాలను సీజ్ చేయాలన్నారు. ఇసుకను తరలిస్తున్న ప్రాంతాలలో జెసిబి సహాయంతో రహదారులను పూడ్చి వేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఇసుక రవాణాకు సిఫార్సులు అనుమతించరాదన్నారు.



నోరుజారిన రామనారాయణ!

● సమయం, సందర్భం లేకనే వదరుబోతుతనం.

కాలు జారితే వెనక్కు తీసుకోవచ్చు. కానీ నోరు జారితే? బజారులో పడక తప్పదు. ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి అదే తప్పు చేశాడు. వైఎస్.జగన్‌ను ఉరి తీయాలని వీరావేశం ప్రదర్శించాడు. జగన్ ఖూనీకోరు, కుట్రదారుడు, దోపిడీదారుడు, ఆయన చేసిన పాపాలకు ఉరి తీసినా తప్పు లేదని తిట్ల వర్షం కురిపించాడు.

నిజానికి జగన్‌పై ఇప్పటికిప్పుడు అంతగా ఆక్రోశం వెళ్లగక్కడానికి కారణమేదీ లేదు. సందర్భమూ లేదు. హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి మీద సిబిఐ ఛార్జిషీట్ నమోదు చేసిన నేపథ్యం ఒక్కటే వుంది. అయితే సబితమ్మలో ఆ ఆవేశం లేదు. తాను జైలుకు పోవలసి వస్తుందేమో, తన మంత్రిత్వం వూడి పోతుందేమో అన్న ఆందోళన వున్నా, లోలోపల మధన పడడం తప్ప బయటపడి ఒక్క మాట మాట్లాడలేదామె. సబితమ్మతో రామనారాయణరెడ్డికి అంత దగ్గర సంబంధాలేమీ లేవు. సహచర మంత్రులుగా మెలగడం తప్ప రాజకీయ అనుబంధాలు లేవు. ఆమె కోసం నోరు పారేసుకోవాల్సిన అవసరం రామనారాయణరెడ్డికి ఎంత మాత్రం లేదు. మంత్రివర్గంలో నలభై మందికిపైగా మంత్రులున్నారు. వారెవరికీ పట్టని అంశం మీద ఈయనెకెందుకు ఆవేశం?

నిజం చెప్పాలంటే, రామనారాయణరెడ్డి ముందుగా అనుకొని, ఆలోచన చేసి, మాట్లాడిన మాటలు కావివి. ఏమీ తోచక, కాలక్షేపం కోసం ఇందిరా భవన్ వెళ్లాడు. అక్కడ ఇద్దరంటే ఇద్దరు పత్రికా విలేకరులున్నారు. మంత్రి దొరికాడు కదా అని సబితమ్మ ఛార్జిషీట్ గురించి ప్రస్తావించారు. యధాలాపంగా మాట్లాడేశాడు మంత్రి. తతిమా విలేకరులు ఆ తర్వాత మాత్రమే ఈ సంగతి తెలుసుకొని, పతాక శీర్షికలకెక్కించారు.

రామనారాయణరెడ్డి ఎప్పుడూ వదరుబోతు కాదు. అది ఆయన అన్నగారికున్న సహజ ఆభరణం. తన మీద మాట పడినా మౌనంగా వుండడం రామనారాయణ అలవాటు. ఇప్పుడు అందుకు భిన్నంగా వ్యవహరించడం విచిత్రం. పైగా వైఎస్.రాజశేఖర్ రెడ్డికి ఆయన రామభక్తుడు. ఇప్పటికీ అటు హైదరాబాదులో, ఇటు నెల్లూరులో కూడా ఇంటి ముందు వైఎస్ పటం వుంటుంది. ప్రతిరోజూ దానికి దండం పెట్టనిదే బయటకు వెళ్లడు. వైఎస్ పట్ల వారికంత విశ్వాసం అత్యంత సహజం. రాజకీయ అనాధల వలె నిరామయంగా తిరుగుతున్న వారిని దగ్గర తీసి, అందలం ఎక్కించింది వైఎస్. పూటకు ఠికానా లేని, చేతిలో పైసా ఆడని అవస్థలలో వున్నప్పుడు కోట్లకు కోట్లు కొల్లగొట్టుకోవడానికి అవకాశం ఇచ్చింది కూడా వైఎస్. ఆయననే వాడు లేకుంటే ఆనం కుటుంబానికి ఈ ప్రాభవం లేదు. ఈ కుబేరత్వమూ లేదు. ఒక పూట అన్నం పెట్టిన వాడిని కూడా జీవితకాలం గుర్తు పెట్టుకోమంటారు పెద్దలు. ఒక జీవితానికి సరిపడా ఐశ్వర్యం ప్రసాదించిన వాడిని దేముడితో సమానంగా కొలవడంలో తప్పులేదు. కానీ రాత్రికి రాత్రి దేముడు కాస్తా దెయ్యంగా ఎందుకు మారిపోయాడు అన్నది ప్రశ్న.

"జగన్ కుటుంబాన్ని సంఘం నుంచి వెలి వేయాలి. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని లక్షల కోట్లు దోచుకొన్నాడు. ఆయన అవినీతి దాహానికి ఎంతో మంది అలోలక్ష్మణా అంటూ అలమటిస్తున్నారు. జగన్ కుటుంబం ఎంతోమంది కన్నీటికి కారణమైంది. ఇంతచేసి ఇప్పుడు చంచల్‌గూడ నుంచి పార్టీ కార్యాలయాన్ని నడుపుకొంటున్నాడు. ఇటువంటి వాడిని ఉరి తీసినా తప్పులేదు" అన్నాడు రామనారాయణ రెడ్డి. ముఖ్యమంత్రి ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెట్టడం మంత్రులకు తప్పని సరి. మా చేతే సంతకాలు పెట్టించుకొని, వారు వేల కోట్లు దండుకొన్నారు. ఇందులో మా బాధ్యత ఏమి వుంది. జగన్ పుణ్యాన ఇప్పటికే మోపిదేవి రమణ జైలులో వున్నాడు. ఇంకెంత మంది ఆ జాబితాలో చేరుతారో తలచుకొంటేనే భయంగా వుంది. ఇటువంటి దోపిడీ దారుడిని, ఖూనీ కోరుని, అవినీతి పరుడిని, కుట్ర దారుడిని ఉరి తీసినా పాపం కాదు... ఇట్లా సాగిపోయింది రామనారాయణరెడ్డి తిట్ల దండకం.

దీనితో రామనారాయణ ఒక్కసారిగా కాంగ్రెస్‌వాదుల దృష్టిలో హీరోగా ఎదిగిపోయాడు. ఏ మంత్రీ జగన్ను విమర్శించే ధైర్యం చేయనప్పుడు, ఏకంగా ఉరి తీయమని పిలుపు ఇచ్చి సాహసికుడిగా పేరు తెచ్చుకొన్నాడు సహచర మంత్రులలో. అయితే అదే సమయంలో ఆయనకు వైఎస్‌కు వున్న సంబంధాలు, వైఎస్ నుంచి పొందిన మేళ్లు, వైఎస్ మరణం తర్వాత జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని చేసిన ప్రకటనలు తెలిసిన వాళ్లు మాత్రం రామనారాయణ రెడ్డిలో ఈ దిగజారుడు ఎందువల్ల అని ప్రశ్నించుకొంటున్నారు. ఆ ప్రశ్నకు సమాధానం రామనారాయణరెడ్డి ఒక్కడే చెప్పాలి. ఆత్మ పరిశీలన, పశ్చాత్తాపభావన వంటివి వున్న

కొరవ 14వ పేజీలో

ఎస్పీపై ఆరోపణలు అర్థరహితం!



నెల్లూరు ఎస్పీ రమణకుమార్ పరమ సాత్వికుడు. నోట్లో నాలుక లేని మనిషి. పోలీసు శాఖలో తప్ప పుట్టాడు. కానిస్టేబిల్‌ను కూడా గౌరవించి మాట్లాడే ఉన్నతాధికారులు పోలీసు శాఖలో బ్రతకడం చాలా కష్టం. కానీ మాటలో ఎంత మృదుత్వం వుంటుందో సంకల్పంలో అంత దృఢత్వం వుంటుంది. దానితోనే ఆయన ఇన్నేళ్లు పోలీసు శాఖలో నెగ్గుకరాగలుగుతున్నాడు. కీలకమైన బాధ్యతలను కూడా సమర్థంగా నిర్వహించగలుగుతున్నాడు. తిరుమల విజిలెన్స్ నేతృత్వం అంటే బంగారు గనితో సమానం. కానీ రమణకుమార్ అంత స్వచ్ఛంగా ఆ పదవి నిర్వహించిన వారు అరుదు. ప్రలోభాలకు లోనయ్యే మనస్తత్వం వుంటే, ఆ మూడేళ్లు చాలు, జీవితకాలం కూర్చుని తినడానికి. అయితే ఆయన తిరుమల వెంకన్న సొత్తు తినమరిగిన పందికొక్కులను పట్టి, చట్టానికి అప్పచెప్పాడే తప్ప తాను తినాలనుకోలేదు. ఆ పందికొక్కులన్నీ కలిసి ఆయనలో తప్పులు వెతకడానికి చేయని ప్రయత్నం లేదు. వారి ప్రయత్నం ఫలించలేదు. అదీ రమణకుమార్ గారి వ్యక్తిత్వం.

నెల్లూరు ఎస్పీగా ఆయన వచ్చిన రోజు నుంచే ఆనం సోదరులకు అయిష్టం. బదలీ కోసం ముఖ్యమంత్రి దగ్గర చాలాసార్లే పట్టుబట్టారు. కానీ డిజిపి దినేష్‌రెడ్డి గారిది భిన్న వైఖరి. రాజకీయ వాదులు కోరినప్పుడల్లా అధికారులను బదలీ చేసుకొంటూ పోతే పోలీసు శాఖ నైతిక సామర్థ్యం క్షీణిస్తుందని ఆయన వాదన. పైగా రమణకుమార్ మీద వేలెత్తి చూపడానికి తప్పేమీ లేదు. దానితో రామనారాయణరెడ్డి రాజకీయ శక్తి ఫలించలేదు.

మొన్న ముఖ్యమంత్రి నెల్లూరు వచ్చినరోజు ఒక ప్రముఖ టీవీ ఛానల్‌లో ఎస్పీ గారి మీద తీవ్రమైన ఆరోపణలతో ప్రత్యేక వార్తా కథనం ప్రసారమైంది. ఎప్పుడో పదిహేనేళ్ల క్రితం రమణకుమార్ గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీగా వున్నప్పుడు, కాజా అనే గ్రామంలో ఒక కృష్ణ మందిరం పేరిట భూ ఆక్రమణ చేశాడని, ఇప్పటికీ ఆ పేరుతో చందాలు దండుతున్నాడని ఆరోపణ. ఈ మందిరం నారాయణతీర్థుల వారు స్వయంగా నిర్మించిందట. కాలక్రమంలో శిథిలం కావడంతో, అపర భక్తుడైన రమణకుమార్ దాన్ని పునర్నిర్మించాడు. అందుకు అప్పటి కలెక్టర్ ఒక ఎకరా స్థలం కేటాయించాడు.

కొరవ 14వ పేజీలో


న్యూట్రన్ 3 సూత్రాల్లో క్రియకు ప్రతిక్రియనేదొకటి

నిరపకారులకు మానసికంగానైనా అపకారం 'శల'పెడితే అతడు మన్నించినా ప్రకృతి (జగన్మాత) మన్నించదు. ఇది కుల, మత, వర్గ, ప్రాంత, కాలకల్పాదులకు మరియు అర్థికాధికారాంగ బలానికి కూడా అతీతమైనట్టి కఠోర వాస్తవం.చెడు 'శల'పుల తీవ్రతను ఐట్టి తద్వారా వారు అనుభవించే కల 'శల'ను ఐట్టి పాప ఫలముంటుంది. దాన్ని అనుభవించక తప్పదు. భూ 'శల' మంతటిని తానొక్కడే పాలించాలని దుసంకల్పం నుండి ప్రపంచ యుద్ధమే సంభవించి వందలాది దేశాల్లో, కోట్లాది మంది మరణానికి కారకుడైన హిట్లర్ చివరికి ఏమి సాధించాడు? తన తుపాకి తూటాతో 'శల' పేల్చుకున్నాడు. శివ తపో భంగమొనర్చి సాక్షాత్తు శ్రీమన్నారాయణ సుతుడే భస్మమైనాడు. రాజార్హత గల అస్సను చంపి, తండ్రిని ఐందీని చేసి, కుమారుణ్ణి గృహనిర్బంధం గావించిన ఔరంగజేబు 'శల' నెరసిన ముదిమిలో, తేజోవిరాజితంగా వెల్గిన మొగలు హయాం తన సుతుని పాలనలో పతనారంభాన్ని చూచి మానసికంగా, శారీరకంగా క్రుంగి, కృశించి నశించాడు. శివ భక్తుల్లో ప్రథమ శిష్యుడిగా 'శల' మానికువై తపో నిష్ఠాగరిష్ఠుడై ఆత్మ లింగాన్నే గైకొన్న, గైకోనంద నాగ్రజుడైన రావణ బ్రహ్మ జానకీ మాతను అపహరించి, చెరపట్ట 'శల'ంచి నన్నిహితుల, సోదరుల, సు'శల' కదకు నతీపి'శల'ను సైతం పెడవెవినబెట్టి పై ఎర్రటి అక్షరాల నిండా కొవ్వు పేరుకొని శ్రీరాముని తో కయ్యానికి దిగి విశ్వకర్మ వినిర్మితమైన సువర్ణ లంకను స్మశాన డొంకగా మార్చి కాష్ఠమైపోయాడు. సూక్ష్మముక్తాయింపు, సత్‌చిత్తుల చిత్తాలను చిన్నబుచ్చకండి. చిత్రగుప్తుని చివరి చిట్టా పుట కూడా పట్టడు. శ్రీరామ నవమి సందర్భముగా సదా మీ శ్రేయోభిలాషి.

డా॥ పెళ్లకూరు జె.పి.రెడ్డి M.B.B.S, FSI, FIC(U.S.A)
తొలి సెక్సాలజిస్ట్, నెల్లూరు,ముంగు, బొల్లి & మొటిమల మచ్చలకై - 0861 - 2333666





మేషం
అశ్వని, భరణి, కృత్తిక 1 పా

జన్మమందు చాతుర్గ్రహ కూటమిచే చేసే పనులన్నింటిలో అధిక ఒత్తిడి ఉన్నప్పటికీ సత్సాంగత్యం, పెద్దల ఆశీస్సులతో కొన్ని ప్రయో జనాలు నెరవేరుతాయి. విమర్శలు తట్టుకొంటారు. రుణ లావాదేవీలు తగ్గుముఖం. అవివాహితులకు శుభవార్తలు. రహస్య అంశాలపై ఆసక్తి చూపవద్దు. రాబోవు రోజులలో ఆర్థికమాంద్యం పెరుగుతుంది. వ్యవసాయదారులకు ఖర్చులు భారం కాగలవు.



వృషభం
కృత్తిక 2,3,4 పా. రోహిణి, మృగశిర 1,2 పా

గ్రహ సంచారాలు క్రమేపి ప్రతికూలతలు ఏర్పడే విధంగా వున్నాయి. నూతన కార్యక్రమాలను చేపట్టక, చేసే పనులపై దృష్టి పెట్టడం మేలు. ఆర్థికస్థితులు అవసరానికి తగినట్లుగా ఆదాయ లుంటాయి. విద్యార్థుల చదువులు చురుకుగా సాగగలవు. ఇంట్లో శుభకార్య యత్నాలు నెరవేరుతాయి. ప్రయాణాలు ముందుగా నిర్ణయించినట్లుగా వున్నవే చేపట్టాలి.



మిథునం
మృగశిర 3,4 పా. ఆర్ద్ర,పునర్వసు,1,2,3 పా

గురు, శని, రాహువులు దోషకారణంగా చేపట్టిన పనులన్నీ కాస్త ఆలస్యమైనా పూర్తికాగలవు. అకారణంగా ధన వ్యయం కాగలదు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు సాధారణ స్థాయిలో జరగగలవు. విద్యా ర్థులు తమ విద్యలకు ఆటంకం కలగకుండా తగు జాగ్రత్తలు అవ సరం. వివాద అంశాల వైపు వెళ్లవద్దు. వ్యవసాయ, కళా, క్రీడాకా రుల పనులు తొందరతో కూడిన నిర్ణయాలచే చీకాకులుంటాయి.



కర్కాటకం
పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష

గ్రహానుకూలతల వల్ల కొంత ఒత్తిడి తగ్గి చేపట్టిన పనులు పూర్తి చేసుకోగలుగుతారు. రుణ సంబంధ యత్నాలు ఫలిస్తాయి. ఇంటి యందు శుభకార్య యత్నాలకు బంధుమిత్ర సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపార వ్యవహారాలలో తోటివారి సహాయం అవసరమౌ తుంది. గృహనిర్మాణాది పనులకై అధిక ధన వ్యయం. రక్త సంబం ధీకులచే సమస్యల నుండి విముక్తి లభిస్తుంది.



సింహం
మఖ, పుబ్బ ఉత్తర 1 పా

మిశ్రమ గ్రహ కూటమిచే కీర్తికి నష్టం కలుగు పనులు చేపడతారు. అధిక ఖర్చులు, అనారోగ్య భావనలు, వృధా ప్రయాణాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోండి. వృత్తి, వ్యాపారాలలో అనుకూలతలు సాధి స్తారు. సోదర వర్గాలతో విభేదాలు రావచ్చు. వ్యవసాయదారులకు రాబడి బాగుంటుంది. కళా, క్రీడాకారులు చేసే ప్రయాణాలలో జాగ్ర త్తలు అవసరం. రాజకీయులు ఉత్సాహంగా ముందుకు సాగుతారు.

కన్య
ఉత్తర 2,3,4పా., హస్త, చిత్తా 1, 2 పా

గ్రహ సంచారం ప్రతికూలంగా వుండడం వల్ల శరీరారోగ్యంలో లోపాలు, చేసే పనులన్నీ నిదానంగా సాగుట, తరచూ మనశ్శాంతి కరువు, వృత్తి, వ్యాపారాలలో ఆదాయంలో మిగులు లేకపోవడం. విద్యార్థుల ప్రయత్నాలు ఫలించవు. స్నేహితుల నుండి అనుకూల వార్తలు వింటారు. వ్యవసాయదారులకు పర్వాలేదని పిస్తుంది. కళా, క్రీడా రంగాల వారు చేపట్టిన పనులు నిదానంగా ఫలిస్తాయి.

వారఫలాలు

తేది 20-4-2013 నుండి 26-4-2013 వరకు మేషంలో రవి, కుజ, శుక్ర, కేతువులు; వృషభంలో గురువు; తులలో శని, రాహువులు; మీనంలో బుధుడు; కర్కాటక, సింహ, కన్య, తులలో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

19తేది స్మార్త శ్రీరామనవమి.
20తేది శ్రీ వైష్ణవ శ్రీరామనవమి, యమధర్మరాజ దశమి.
21తేది వాడపల్లి తీర్థం.
22తేది వామన ద్వాదశి.
23తేది మహావీర్ జయంతి. అనంగ త్రయోదశి. తిరుమల శ్రీవారి వసంతోత్సవ ప్రారంభం.
25తేది మహా చైత్ర – చంద్రగ్రహణం. ఇంద్రపూజ.

శుభ ముహూర్తాలు

శుక్ర మౌఢ్యమి కారణంగా వివాహాది శుభ కార్యాలకు శుభముహూర్తాలు లేవు. సీమంత, అన్నప్రాసనాది సామాన్య కార్యక్రమాలకు శుభముహూర్తాలున్నాయి.

ఏప్రెల్ తిథులు
చైత్ర శుద్ధ

20	శని	నవమి	ఉ	08.13 గం.ల.వ
21	ఆది	దశమి	ప	08.49 గం.ల.వ
22	సోమ	ఏకాదశి	ప	08.41 గం.ల.వ
23	మంగళ	ద్వాదశి	ఉ	07.47 గం.ల.వ
24	బుధ	త్రయోదశి	ఉ	06.12 గం.ల.వ
		చతుర్దశి	తె	04.02 గం.ల.వ
25	గురు	పౌర్ణమి	రా	01.25 గం.ల.వ

చైత్ర బహుళ

26	శుక్ర	పాడ్యమి	రా	10.29 గం.ల.వ

అక్కరాజు బాలసుబ్రహ్మణ్యం
7/34, దొడ్ల సుబ్బారెడ్డి నగర్, నవలాకులతోట, నెల్లూరు – 2. సెల్: 95819 76599.



తుల
చిత్తా 3,4 పా, స్వాతి, విశాఖ 1,2,3 పా

ఏలిన నాటి శనిచే శరీరబాధలు, ప్రతికూల గ్రహ సంచారం వల్ల కుటుంబ విషయాలలో చిక్కులు, చీకాకులు, ఇంటాబయట అవ మానకర సంఘటలుంటాయి. వృత్తి, వ్యాపారాలలోని వారికి ఏకా గ్రత లేకపోవడం వంటివి వుంటాయి. విద్యార్థులు అన్య విషయా లకు దూరంగా వుండడం మేలు. వ్యవసాయ, కళా, క్రీడలలోని వారు మాట పట్టింపులకు వెళ్లవద్దు.



వృశ్చికం
విశాఖ 4 పా, అనూరాధ, జేష్ఠ

ఏలిననాటి శని బలంగా వుండి, మిగిలిన గ్రహాలన్నీ సామాన్య బలంతో వుండడం వల్ల బంధుమిత్రులతో అనుకూలతలు సాధించి, కార్య లాభం పొందగలరు. ఇంట్లో జరుగు శుభకార్యాలకై వస్తు, వాహన, ఆభరణాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆదాయానికి తగ్గట్లు ఖర్చులుంటాయి. విద్యార్థులు చదువు మాని సాహసకార్యాలు చేయవద్దు. వ్యవసాయదారులకు స్వల్ప ఆదాయం వుంటుంది.



ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా

గ్రహానుకూలతల వల్ల చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభకార్యాల నిమిత్తం విందుల ఏర్పాటుకై చేసే రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానంతో అనుకూలతలు సాధిస్తారు. విచార సంఘటనలకు దూరంగా వుంటారు. ఆధ్యాత్మిక చింతనకు తరచూ ఆటంకాలు. విద్యార్థులకు ప్రతి పనికీ పట్టుదల అవసరం. వ్యవసాయదారులకు గతంలోకన్నా మేలుగా వుంటుంది.



మకరం
ఉత్తరాషాఢ 2, 3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా

గ్రహాలు ప్రతికూలమవడడంతో ఆదాయం కన్నా ఖర్చులధికంగా వుంటాయి. ఇంట్లో పెద్దవారితో మాట పట్టింపులు, ఏ పని చేపట్టినా పూర్తి కాకుండడం, శ్రద్ధ తగ్గడం వుంటుంది. వృత్తి, వ్యాపార, ఉద్యోగా లలోనివారు మోసపోకుండా జాగ్రత్తలవసరం. స్పెక్యులేషన్ కలసి రాదు. వ్యవసాయదారులకు మంచి మార్పులు రాగలవు. కళా, క్రీడ లలోని వారు తోటివారితో కలహాలు రాకుండా జాగ్రత్త పడాలి.



కుంభం
ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వ భాద్ర 1,2,3 పా

ఇంటాబయట విరోధాలు, చేపట్టిన పనులకు విఘ్నాలు, సంతోషం పొందలేరు. అనారోగ్య భావనలు చిన్నవైనా పెద్ద జాగ్రత్తలవసరం. విద్యార్థులకు చదువుపై ప్రత్యేక దృష్టి అవసరం. వ్యవసాయదారు లకు ఆదాయం వున్నా దుబారా చేస్తారు. కళా, క్రీడా రంగాల వారు ఓర్పుకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాజకీయ నాయకులు పై, క్రింది వర్గాల అనుకూలతలు సాధించాలి.

మీనం
పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర, రేవతి

చేసే పనులలో తరచూ ఆటంకాలు, మానసిక దౌర్బల్యం తగ్గు తుంది. గౌరవ ప్రతిష్టలకు భంగం. కొంత శత్రు బెడద తగ్గుతుంది. స్పెక్యులేషన్ లాభించదు. విద్యార్థులకు మనో నిబ్బరం అవసరం. బంధువులతో మనస్పర్థలు రానివ్వకండి. వ్యవసాయదారులకు అను కూలత వుంటుంది. రాజకీయులు చేపట్టిన పనులు వికటిస్తాయి. భాగస్వామ్య నిర్ణయాలు అవసరం.

వాస్తు దోషాలను నిలువరించే గ్రహబలం!

వాస్తు సందేహాలు సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
4వ వీధి, గాయత్రినగర్, ఎ.కె. నగర్ పోస్టు, నెల్లూరు-4.
ఫోన్: 2322345, సెల్: 9490125878.

డి.రంగమ్మ నాయుడుపేట

** వాస్తు లేకపోయినా కొందరు బాగానే వున్నారు.*

అనుకూల గ్రహాలున్నంత కాలం వాస్తు దోషాలు మూలల్లో నక్కి వుంటాయి. ఆ తర్వాతే ఓడల్ని బండ్లను చేస్తాయి. ఆలస్యం వద్దు. వాస్తు దోషాల్ని సరి చేసుకోండి.

వై.సూర్యనారాయణ గూడూరు

** పాత ఇంటిని పడగొట్టేశాక ఇప్పుడు శంకుస్థాపన చెయ్యవచ్చా?*

పని ప్రారంభించిన కాలం మంచిదే అయినా గృహ ప్రారంభం శంకుస్థాపనతో ఆరంభ మవుతుంది. శుక్రమౌఢ్యమిపోయే దాకా శంకు స్థాపనకు ఆగడం మంచిది.

రెడ్డి ప్రవీణ తిరుపతి

** మా నాన్న గారు జాతకాల్ని నమ్ముతారు. తిరుపతి ప్రాంతం అంతా ఇంతే.*

శాస్త్రాలెప్పుడూ తప్పు చెప్పవు. అయితే శాస్త్రం చెప్పేవాళ్లలో కుపండితులు ఎక్కువ. కుటుంబ సం స్కారం, అబ్బాయి, అమ్మాయిల గుణం శాస్త్రం కంటే కూడా చాలా ముఖ్యమైనది.

ద్వివేది అవినాష్ హైదరాబాద్

** ఈశాన్యం కుంభప్రతిష్టను గురించి చెప్పండి?*

యంత్రం, రుద్రాక్ష, పూజా విధానాలు జరిగి నప్పటికీ ఉక్కిరి బిక్కిరి చేసే సమస్యలు చుట్టు ముడుతున్నప్పుడు ఆఖరి అస్త్రం ఈశాన్యం 'కుంభ ప్రతిష్ట'.

డాక్టర్ ప్రత్యూష బెంగుళూరు

** జ్యోతిషం ఆపదలను ఖచ్చితంగా చెబుతుందా?*

ప్రపంచ ప్రఖ్యాత జ్యోతిష శాస్త్రవేత్త డాక్టర్ బెకర్ ప్రకారం భారతీయ జ్యోతిషం ఏ విషయా న్నైనా వంద శాతం సంపూర్ణంగా నిర్ధారిస్తుంది. యుద్ధాల్ని, ఉత్పాతాల్ని ముందుగా నిర్ధారించిన భార తీయ జ్యోతిషం నాకు గురువు అంటారాయన.

డాక్టర్ చాణక్య చెన్నై

** వేదాంగాలకు, వాస్తుకు గల సంబం ధమేమిటి?*

వేదాంగాలైన శిక్ష, వ్యాకరణం జ్యోతిష, కల్పక నిరుక్త, ఛందస్సుల్లో జ్యోతిష శాస్త్రం నుంచి వాస్తు శాస్త్రం ఆవిర్భవించింది.

డి.శుష్కారామ్ పెనుగొండ

** రాశి ఫలితాలు చూసి మావారు ఏడుస్తూ, నవ్వుతూ వుంటారు. వీటిని నమ్మవచ్చా?*

గ్రహస్థితులు, గోచారరీత్యా రాశి ఫలితాలు ఇవ్వడం జరుగుతుంది. ఫలితాలు మాత్రం వీటిని బట్టే అందరికీ ఒకేలాగా జరుగుతాయని చెప్పలేం. ఫలితాలు జన్మ నక్షత్రాలనుబట్టి జరుగుతాయి. అం దువల్ల వారి ఫలాలను మామూలుగా తీసుకోండి.

పి.సుధేష్ణ గూడూరు

** పిల్లల చదువు, ఆరోగ్యం, అభివృద్ధి విష యంలో ఏ విషయాల్ని పాటించాలి?*

వాస్తుపరమైన సవరణలు, యంత్ర ప్రతి ష్టలు, నక్షత్రపరంగా నవరత్నధారణ చేయిస్తే పిల్లల విషయంలో సమస్యలు తలెత్తవు.

ఎన్.భరణి తడ

** అమావాస్య ముందు, వెనకాల పెళ్లిచూపులు చూడకూడదా?*

అని ఏ శాస్త్రాల్లోనూ చెప్పబడలేదు. మధ్య వ్యక్తులు కల్పించినవివన్నీ. అమావాస్య రోజు శుభ కార్యాలు నిషిద్ధం. దానికి శాస్త్రీయ కారణాలు న్నాయి.

ఆర్వేల శకుంతల తిరుచానూరు

** గంటల పంచాంగాలను చూసి జవాబులు చెబుతున్నారు. ఒకరు చెప్పింది ఒకరు చెప్పరు. శాస్త్ర గౌరవాన్ని పోగొడుతున్నారనిపిస్తుంది.*

శాస్త్రంలో నిష్ణాతులుకాని, మిడిమిడి జ్ఞానం గల వారిని మీరు కలవడమే తప్పు. శాస్త్ర విషయా లను, వ్యక్తుల్ని బేరీజు వేసుకొని వెళ్లాలి. ఈ ఆరోప ణలు ఎదుర్కోవడం జ్యోతిష్కులకు అవమానకరం.


డాక్టర్ విశ్వంప్రవీణ్ చెన్నై

** మన భూభాగం పాలపుంతలోని ఒక భాగం కదా? మరి పాలపుంతలెన్ని వున్నాయి?*

వరాహమిహిర ఖగోళ సంహిత ప్రకారం తొమ్మిది కోట్ల ముప్పై లక్షల పాలపుంతలు చరా చర ఖగోళంలో వున్నాయి.

జమీన్‌రైతుతో అనుబంధంగల అక్షరయోధుడికి జ్ఞానపీఠం!

ఎనిమిదివ తరగతి మాత్రమే చదివిన రావూరి భరద్వాజ విస్తృతంగా జీవితాన్ని చదవ గలిగినందుకే తన రచనల్లో విలక్షణత, వాస్తవికత, మానవతలను విభిన్న కోణాల్లో ప్రకటించి పఠితల మనసు గెలిచారు.



ఎన్నో ఏళ్ల విరామం తర్వాత తెలుగు సాహిత్యంలో మరో అక్షర యోధునికి ప్రతిష్టాత్మక, అత్యున్నత సాహిత్య పురస్కారం జ్ఞాన పీఠం వరించింది. ఎనభై ఆరేళ్ల వయసున్న రుషి లాంటి అసాధారణ రచయిత రావూరి భరద్వాజ గారిని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఆ పుర స్కార కమిటీ ఛైర్మన్ సీతాకాంత్ మహాపాత్ర బుధ వారం ప్రకటించాక, అసలు సిసలైన అర్హునికి ఈ పురస్కారం రావడం పట్ల తెలుగు పాఠక లోకం మనసులు పులకించాయి.

కేవలం ఎనిమిదవ తరగతి మాత్రమే చదివిన ఈ రచయిత విస్తృతంగా జీవితాన్ని చదవగలిగినం దుకే తన రచనల్లో విలక్షణత, వాస్తవికత, మానవ తలను విభిన్న కోణాల్లో ప్రకటించి పఠితల మనసు గెలిచారు. జీవితంలో అట్టడుగు పార్శ్వాల్ని బలంగా స్పృశించారు కాబట్టే, ఈ సామాన్య సృజనకారుడు ఇవాళ అసామాన్యుడుగా చరిత్రలో నిలచారు.

ముప్పై ఏడు కథా సంపుటిలు, పదిహేడు నవ లలు వెలువరించిన ఈ విరామ మెరుగని రచయిత ఈ రోజు సాహితీ శిఖరంపై సగర్వంగా తలెత్తుకు నించున్నారు. తెలుగువారు గుండెలు విరుచుకు నేలా వార్తల్లో కన్పించారు. ఈ విజయం వెనుక ఒక విభిన్నమైన జీవితం వుంది. తడి ఆరని ఆర్ద్రత వుంది.

ప్రింటింగ్ ప్రెస్సులో కంపోజింగు వర్కరుగా పనిచేసిన చేతులతో జీవితాన్ని హృదయపు తడితో కడిగి ముత్యంలా సాహిత్యంలో ఇవాళ మెరిసిన ఈ పెద్దాయన ఒక పెద్ద కష్టాల కడలినే దాటారంటే అతిశయోక్తి కాదు. నెల్లూరు 'జమీన్‌రైతు' వారపత్రి కలో కూడా పనిచేసి ఇక్కడి నేలతో అనుబంధం కలి గిన ఈయన పాకుడురాళ్ళు నవలలో ఆ విశేషాలు పాత్రలుగా మలిచారు.

ఎనిమిది మాత్రమే చదివిన ఈ సృజనకారుడి సృష్టి ఈరోజు ఎం.ఏ. తెలుగు విద్యార్థులకు పాఠంగా వుం దంటే వీరెంత ప్రతిభాశాలో అంతకంటే ఏం సాక్ష్యం కావాలి. జీవితంలో అన్ని దశల్లో కష్టాలు అనుభవిస్తూనే కవిత, కథ, నవల, నాటకం, సైన్స్ అంశాల రచ యితగా అన్ని ప్రక్రియలలోను తన ప్రతిభ చాటారు. అంతేకాక బాల సాహి త్యంలో కూడా తన ముద్ర వేసి ఐదు నవలికలు, ఐదు కథల సంపుటాలు వెలు వరించారు. మానవీయ కోణంలో బలంగా కథ చెప్పగల అతి కొద్ది మంది కథకులలో రావూరి వారు అగ్రగణ్యులు. గొప్ప సామాజిక స్పృహగల రచయితగా వీరిని పేర్కొనవచ్చు.

ఈయన సృజనకు అద్దం పట్టే కాదంబరి, పాకుడు రాళ్ళు, జీవన సమరం, ఇనుప తెర వెనుక, కౌముది అనే గొప్ప తెలుగు నవలలు ఆంగ్ల అను వాదానికి నోచుకుని విశ్వవ్యాప్తమయ్యాయి. వెలు తురు చినుకులు అనే కవిత్వం విలక్షణ రచనగా పేరొందింది. ఎన్నో సమయాల్లో ఆకలిని జయించ లేకపోయినా అక్షరాన్ని జయించారాయన. "పాకుడు రాళ్ళు" తెలుగు సినీ రంగంపై, వ్యక్తుల అంతరా లపై వెన్ను చరిచిన ఒక అద్భుత రచన. కానీ వ్యక్తి గతంగా ఆయన తన "జీవన సమరం" నవల ఇష్టం అంటారు.


ఈ అత్యున్నత అవార్డు శిఖరం ఎక్కే ముందు వీరు సాహిత్య అకాడమి అవార్డు, సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు, తెలుగు అకాడమి అవార్డు, బాల సాహిత్య పరిషత్ అవార్డు, నాగార్జున విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ మెట్లు ఎక్కి వచ్చారు. అవన్నీ ఆయనను వెతుక్కుని వచ్చి వరించినవే.

విభిన్న సాహిత్య ప్రక్రియల్లో విస్తృతంగా కృషి చేసి, అలుపెరుగని ఈ అక్షర యోధునికి, తిక్కన తిరిగిన నేలతో, మన పెన్నాతీరంతో, 'జమీన్‌రైతు' పత్రికతో అనుబంధం వుండడం గుర్తు చేసుకోవా ల్సిన సందర్భం. నెల్లూరు వారు గర్వించాల్సిన విష యం. ఎప్పుడు వారిని కలిసినా నెల్లూరు అనుబం ధాన్ని అపురూపంగా గుర్తు చేసుకునేవారు.

ఆయన సరికొత్త బలంతో మరికొన్ని రచనలు చేసి, ఈ తరానికి వారి అనుభవాల్ని మరింత పరిచ యం చేసి, నిండు నూరేళ్ళు తన సాదా సీదా వ్యక్తి త్వంతో అందర్నీ మరింత అలరించాలని ఆశిద్దాం.

– పెరుగు రామకృష్ణ

సంస్మరణ



కీ॥శే॥ బోగొల్లు నారాయణరెడ్డి గారు

నిర్యాణం : 23-4-1995 18వ వర్థంతి : 23-4-2013

మా తండ్రి

బోగొల్లు నారాయణరెడ్డి గారి

18వ వర్థంతి సందర్భంగా

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ...

బి.మోహన్‌రెడ్డి Architect & Engineer

Mohan Architects (P) Ltd., Chennai.

ఫోన్: 044 - 24510157

మరియు **కుటుంబ సభ్యులు.**

టైమ్‌పాస్ క్రేజీ!



✍ అల్లూరు రహీం

సంతోషం పత్రిక ఎడిటర్ కొండేటి సురేష్ తెలివైన వ్యక్తి. తమిళంలో హిట్ అయిన లో బడ్జెట్ సినిమాలను తెలుగులో డబ్‌చేసి వదిలేస్తూ బాగా గడించిన నిర్మాతగా ఆయనది అందెవేసిన చేయి. కేవలం కామెడీని ఆధారం చేసుకుని తమిళంలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకొంటున్న చిన్న హీరో ఆర్యతోపాటు ఇద్దరు ముద్దుగుమ్మలు హన్సిక, అంజలిలను పెట్టి తీసిన చిత్రమే క్రేజీ. పేరుకు తగ్గట్టే ఈ చిత్రం రెండు గంటలపాటు క్రేజీగా నడుస్తుంది. ఈ చిత్ర దర్శకుడు కన్నన్ ఎప్పుడో చూసిన కొన్ని ఇంగ్లీషు చిత్రాలలోని పాయింట్స్‌ను విస్తృత పరుచుకొని క్రేజీ కథను అల్లుకొన్నాడు. స్క్రీన్‌ప్లే నడతంతా కామెడీ వైపు సంతానం ద్వారా మళ్లించివేశాడు. హన్సిక ఈ చిత్రంలో ఎయిర్‌హోస్టస్. ఆమె హీరోను ఆకర్షించను చిట్టి పొట్టి దుస్తులు వేసుకొని లడ్డూ తినాలని ఉందా అంటూ ద్వంద్వార్థపు మాటలు మాట్లాడుతుంది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రంలో పద్ధతిగా కన్పించిన అంజలి ఈ సినిమాలో ఆర్యకు ఘాటైన ముద్దు కూడా ఇస్తుంది. ఇది చాలదని దర్శకుడు నీతూచంద్రతో ఓ ఐటెమ్ పాట కూడా పెట్టాడు. సినిమాలోని కాలింగ్ బెల్, హీరో రూంలో బొద్దింకల మేళా, సినిమా నిర్మాతలు హీరోయిన్లను వాడుకొనే విధానంపై సెటైర్లు బాగా పేలాయి. ఇలియానా చికెన్ తిని కడుపులో గడబిడతో నాన్‌స్టాప్‌గా సంతానం పడే కష్టాలను చూసి సినిమా చూస్తున్న ప్రేక్షకులు కడుపుబ్బా నవ్వుకొంటారు. నెల్లూరీయుడు శశాంక్ వెన్నెలకంటి కామెడీ కలబోతతో వ్రాసిన కక్కా డబ్బా, అంబోతు... జింబోతు, అరటి పండుకు ఆపరేషన్, చెత్త బుట్టలాంటి ఇల్లు డైలాగులు బాగా పేలాయి. సునామీ అనగానే దాన్ని చూడను వెళ్లి ఎక్కువ మంది చచ్చారు. పేపర్లలో జీతాలివ్వడం లేదు. వంటి డైలాగులు మీడియాపై సెటైర్‌గా వదిలారు. హనుమంతరావు అనే కొత్త పాటల రచయిత వ్రాసిన లైలా, ఎందుకిలా చరణాలతో సాగే పాటలు తమిళ పాటలనిపించవు. విదేశీ లొకేషన్స్‌ను కెమెరామెన్ ముత్తయ్య బాగా చూపించాడు.

చిత్ర సమీక్ష

చిత్ర కథలోనికివెళ్తే ముంబాయి నుంచి వెలువడే తెలుగు దినపత్రిక మర్నాడులో జికె (ఆర్య) ప్రధాన విలేకరిగా పనిచేస్తుంటాడు. సెంట్రల్ పేజీకి గుసగుసలతోపాటు న్యూస్‌ఫోటోల వెనుక కథలు వ్రాసే రాకీ(సంతానం), కార్టూనిస్ట్ శ్రీను(ప్రేమ్‌జీ) ఒకే రూమ్‌లో అద్దెకుంటారు. ఈ ఇంటి ఓనర్(అలీ). ఇక్కడ నుంచే వెలువడే ఇంగ్లీషు పత్రికలో రిపోర్టర్‌గా సంధ్య(అంజలి), ఎయిర్‌హోస్టస్‌గా మధు(హన్సిక) పనిచేస్తుంటుంది. సంధ్య, మధులు జికెతో దగ్గరగా మసులుతుంటారు. ఇద్దరికీ జికెను పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశ్యం ఉంటుంది. ఓ రోజు ఎయిర్ పోర్ట్‌లో తనతోపాటు పనిచేసే ఎయిర్‌హోస్టస్ ఓ పార్శిల్‌ను తానిచ్చిన అడ్రస్‌లోని వారికిమ్మని మధుకు ఇస్తుంది. ఈ పార్శిల్‌లో విలువైన వజ్రాలుంటాయి. దీన్ని మధు జికె చేతికిస్తుంది. జికె, రాకీ చేతికిస్తాడు. అతను శ్రీను చేతికిస్తాడు. శ్రీను, రాకీ విరోచనాలతో బాధపడుతూ ల్యాబ్‌కు ఇవ్వమని ఇచ్చే మలం శాంపిల్ తాలుకు డబ్బాకు బదులు వజ్రాల డబ్బాను రాంగ్ అడ్రస్‌లో ఇచ్చేస్తాడు. డబ్బా కోసం స్మగ్లర్(నాజర్) రంగంలో దిగుతాడు. అక్కడ నుంచి చిత్ర కథ నానా మలుపుల మధ్య నవ్వుల బాటపట్టి చివరకు సుఖాంతమవుతుంది. చిత్రంలో హెచ్చుతగ్గుల గూర్చి ఆలోచించక టైమ్‌పాస్‌కు క్రేజీకి వెళ్లొచ్చు.



అమ్మగా మధుబాల

నాటి హీరోయిన్లు నేటి అమ్మలు. నేటి అమ్మలే రేపటి బామ్మలు. ఇదీ సినిమా పరిశ్రమ వరుస. వయసు పెరిగే కొద్దీ వాళ్లు పోషించే పాత్రల్లోనూ మార్పులొస్తుంటాయి. హాలీవుడ్‌లో 40 ఏళ్లు పూర్తయితే హీరోయిన్ అవుతారు. అదే మన చిత్రపరిశ్రమకు వచ్చేసరికి 40 ఏళ్లకు అమ్మ పాత్రలలో దర్శనమిస్తారు. ఆ తరహాలో త్వరలో ఓ కొత్త అమ్మ తెరపైకొస్తోంది. రోజా, జెంటిల్‌మేన్, అల్లరి ప్రియుడు, గణేష్ తదితర సినిమాలతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించిన హీరోయిన్ మధుబాల ఇప్పుడు అమ్మగా తెరపై దర్శనమివ్వబోతోంది. నిర్మాత ఎం.ఎస్.రాజు తనయుడు సుమంత్ అశ్విన్ కథానాయకుడుగా 'అంతకు ముందు... ఆ తర్వాత' అనే చిత్రం తెరకెక్కబోతోంది. మోహన్‌కృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో కథానాయకుడి అమ్మగా మధుబాల కనిపించబోతోంది. ఈ సినిమాలో అమ్మ పాత్రకు ఎంతో ప్రాధాన్యముందట. దానికితోడు అందమైన అమ్మగా కనిపించాలట. అందుకే మధుబాలను ఆశ్రయించారు. త్వరలోనే ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లబోతూంది.

రుద్రమదేవిలో నథాలియా!



అందాలు ఆరబోయడంలో తిరుగులేని భామ నథాలియా కౌర్. ఈ అమ్మడి అందానికి దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా ఫిదా అయిపోయాడు. ఆమెతో అందం అనే సినిమా తెరకెక్కిస్తానని శపథం చేశాడు. అటువంటి ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు తెలుగు తెరపై యువరాణిగా దర్శనమివ్వబోతోంది. గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో రుద్రమదేవిగా అనుష్క ముఖ్యపాత్రను రానా పోషిస్తున్నాడు. అన్నాంబిక అనే యువరాణి పాత్ర కోసం నథాలియాను ఎంపిక చేశారు. కథలో ఈ పాత్రకు ఎంతో ప్రాధాన్యమున్నట్లు సమాచారం. త్రీడీలో తయారవుతున్న ఈ చిత్రంలో కృష్ణంరాజు కూడా ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు.



నయనతార డిమాండ్!

పేరున్న హీరోయిన్లు పారితోషికాన్ని పెంచేసుకొంటూ వెళ్తున్నారు. ఒక ట్రెండు విజయాలు చేతికి అందగానే అందరిదీ కోటి బాటే. కోటికి పడగెత్తిన తారల్లో నయనతార పేరు ముందు చెప్పుకోవాలి. తెలుగులో మంచి ఫామ్‌లో ఉండగా కోటి డిమాండ్ చేసింది. ఆమె అడిగినంత నిర్మాతలు ఇచ్చారు కూడా. ఇప్పుడీమె ఇంకో అర కోటి పెంచారు. ఇదే విషయాన్ని ఆమె వద్ద ప్రస్తావిస్తే పారితోషికం అనేది మార్కెట్‌ను బట్టి వుంటుంది. మేం అడిగినంత ఇవ్వరు. మా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొనే చెల్లిస్తారు. అయినా కోటిన్నర అనేది అన్ని సినిమాలకూ కాదు. ద్విభాషా చిత్రాలకే ఈ రేటు. మిగిలిన సినిమాలకు మామూలుగానే తీసుకొంటున్నా అంటోంది నయన.

విజయపథంలో స్వాతి!



కలర్స్ స్వాతికి కాలం కలిసొచ్చిందని చెప్పొచ్చు. ఇటీవల ఆమె తెలుగులో నటించిన 'స్వామిరారా' చిత్రం ప్రేక్షకులకు చేరువైంది. ఈ సినిమా విడుదలైన రోజునే మళయాళంలో ఆమె నటించిన 'ఆమెన్' సినిమా విడుదలయ్యింది. అక్కడా ఆ సినిమా విజయాన్ని దక్కించుకొంది. దీంతో స్వాతి సంతోషం రెట్టింపైంది. రెండూ వైవిధ్యమైన చిత్రాలే. కొత్తదనం కోరుకొనే ప్రేక్షకులకు ఇవి చేరువ కావడం సంతోషంగా వుంది. నా మాతృభాష తెలుగులో దక్కిన విజయమే ఎక్కువ ఆనందాన్నిస్తుంది. మళయాళ సినిమాలో నటించిన అనుభవం కొత్తగా అనిపించిందంది స్వాతి.



స్నేహా ఉల్లాల్‌కి అవకాశం!

ఉల్లాసంగా ఉత్సాహంగా, సింహాలాంటి విజయాలు ఖాతాలో ఉన్నా దూసుకెళ్లలేక పోతున్న నాయిక స్నేహా ఉల్లాల్. ప్రస్తుతం నరేష్‌తో యాక్షన్ చిత్రంలో నటిస్తోంది. ఆమెకు మరో తెలుగు సినిమాలో అవకాశం దక్కింది. నవదీప్ హీరోగా త్వరలో ఓ సినిమా మొదలవుతుంది. ఈ చిత్రానికి సూర్యదేవర వినోద్ నిర్మాత. రమేష్ కృష్ణ దర్శకత్వం వహిస్తారు. ఇందులో నాయికగా స్నేహా ఉల్లాల్‌ని ఎంపిక చేసుకున్నారు. ఈ సినిమా ఉగాది రోజున లాంఛనంగా మొదలౌతుంది. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ప్రేమకథా చిత్రమని సమాచారం.



వైకాపా ప్రజా బ్యాలెట్!

ప్రజలపై రకరకాల భారాలను మోపుతున్న ప్రభుత్వానికి బ్యాలెట్ ద్వారా నిరసనలు తెలపాలని వైకాపా నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనిల్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ ఆత్మకూరు బస్టాండ్ కూడలిలో ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికోసారి విద్యుత్ ఛార్జీలు, నెలకొకసారి సర్‌ఛార్జీలు పెంచుకుంటూ పోతుందన్నారు. ముఖ్యమంత్రికి పరిపాలన చేతకాక విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని, దీంతో కోతలతోపాటు ఇటు ఛార్జీలను పెంచారన్నారు. ప్రభుత్వ భారాలు ప్రజలు మోయలేని స్థితిలో ఉన్నారన్నారు. విద్యుత్ ఛార్జీలకు నిరసనగా ప్రతిపక్షాలు ఉద్యమాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి బుద్ధివచ్చేలా ప్రజా బ్యాలెట్ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని నిరసనలు తెలపాలన్నారు. దీనిలో వైకాపా నాయకులు సంక్రాంతి కళ్యాణ్, ముక్కాల ద్వారకానాథ్, ముప్పసాని శ్రీనివాసులు, మునీర్ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకులను తూలనాడిన స్వామి స్వరూపానంద!

ఉగాది వేడుకల్లో స్వామి నోట రాజకీయం



దిక్కుమాలిన రాజకీయ నాయకులు, పార్టీలు దేశాన్ని పాలించడం వల్లే దేశంలో హిందూ సంస్కృతి, సాంప్రదాయాలు భ్రష్టుపడుతున్నాయని విశాఖ శారదా పీఠం అధిపతి శ్రీ స్వరూపానంద సరస్వతి వ్యాఖ్యానించారు. సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాలాజీనగర్‌లో జరిగిన ఉగాది వేడుకల్లో ఆయన పాల్గొని ఉగాది ప్రశస్త్యంతో పాటు వివిధ అంశాలపై తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్లు వెల్లడించారు. తెలుగు వారి తొలి పండుగైన ఉగాది సామాజిక స్పృహకు ప్రతిరూపమని అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ తల్లితండ్రులను, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలని అప్పుడే శుభం జరుగుతుందన్నారు. ప్రపంచంలోని పలు దేశాలు లక్షల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఖగోళ రహస్యాలను కనుగొనే ప్రయత్నం చేస్తుంటే మన పూర్వీకులు ఏనాడో ఖగోళశాస్త్రంపై పట్టుసాధించి, గ్రహాల కదలికలను కనిపెట్టారన్నారు. పంచాంగం ద్వారా 50 ఏళ్ల తర్వాత జరిగే విషయాలను తెలుసుకోవచ్చన్నారు. జ్యోతిషం కేవలం భారతదేశ సొత్తన్నారు. ఎంతో గొప్పదైన జ్యోతిషశాస్త్రాన్ని అడ్డం పెట్టుకుని కొందరు మోసాలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. అంతటి ప్రాధాన్యం గల జ్యోతిషశాస్త్రాన్ని మేధావి అయిన కట్టూ విమర్శించడం బాధాకరం అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న కార్యక్రమ నిర్వాహకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్‌లను ఆయన అభినందించారు.

ఎండిపోతున్న పచ్చిక బయళ్లు!



ఇందిరమ్మ విగ్రహం వద్ద ఎండిన పచ్చిక.

నెల్లూరు నగరంలో వివిధ ప్రాంతాలు, కూడళ్లలో ఏర్పాటుచేసిన పచ్చికబయళ్లు, పూలమొక్కలకు నీటి సరఫరా లేక ఎండి పోతున్నాయి. నగరంలో బొల్లినేని ఆసుపత్రి, ఆర్టీసి, కెవిఆర్ పెట్రోల్ బంకు, మద్రాసు బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం, గాంధీబొమ్మ ప్రాంతాల్లో ఐలాండ్స్ నిర్మించి గ్రీనరీని ఏర్పాటు చేశారు. పచ్చదనంగా వుండాలంటే వీటిని ప్రతిరోజూ నీటితో నింపాలి. వీటి పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టే మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల ఉదాసీనతో, సిబ్బంది నిర్లక్ష్యమో తెలియదుగానీ వీటి గురించి పట్టించుకోవడం మానేశారు. అసలే వేసవి కాలం కావడంతో అన్ని ప్రాంతాల్లో పచ్చిక బయళ్లు, పూలమొక్కలు ఎండిపోయి, గాలి వీచినప్పుడు దుమ్ము, ధూళి జనంపై పడుతుంది. కోట్ల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన ఐలాండ్స్ కేవలం నీటి కొరత కారణంతో ఎండిపోయి దర్శనమిస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు వీటి ప్రక్కనే వాహనాల్లో పయనిస్తూ ఎండిపోయిన పచ్చికబయళ్లను గమనించక పోవడం విశేషం.

తడిచిన టెన్త్ పరీక్ష పత్రాలు!

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

పదవ తరగతి సమాధాన పత్రాల మూల్యాంకనం నగరంలోని సెయింట్ జోసెఫ్ స్కూలులో ఆరంభమైంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాధాన పత్రాలకు ఇక్కడ మూల్యాంకనం చేసేందుకు అధికారులు అన్ని చర్యలు చేపట్టినా కొందరు ఉపాధ్యాయులు అనారోగ్య కారణాలతో విధుల నుంచి వైదొలుగుతామని చెప్పడం, అందుకు జిల్లా విద్యాశాఖాధికారి మువ్వా రామలింగం ఒప్పుకోకపోవడంతో ఆదిలోనే హంసపాదు అన్నట్లు పదవ తరగతి మూల్యాంకనం తొలిరోజే వివాదాస్పదమైంది. దీనికి తోడు జిల్లా కేంద్రానికి మూల్యాంకనం కోసం వచ్చిన సమాధాన పత్రాలు తడిసిపోయి వుండడం, వాటిని అధికారులు గుట్టుచప్పుడు కాకుండా ఆరబెట్టాలని చూసినా అది బట్టబయలైంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాధాన పత్రాలను బార్ కోడింగ్ చేసి ఆ తర్వాత పేపర్లు దిద్దే ప్రక్రియ చేపడుతారు. ఇటీవల వివిధ ప్రాంతాలలో అకాల వర్షాలు కురిశాయి. పదవ తరగతి జవాబు పత్రాలను వివిధ జిల్లాలకు తరలించేప్పుడు ఆ బండిల్స్ పూర్తిగా తడిసిపోయాయి. అధికారులు ఈ బండిల్స్‌ను తెరచి చూడగా అవి తడిసి ముద్దయి వుండడాన్ని గమనించి వాటిని స్కూల్ ఆవరణలోనే ఆరబెట్టారు. ఈ విషయం బయటకు పొక్కడంతో కలకలం రేగింది. ఈ పేపర్లు తడిసిపోవడం వలన డబుల్ ప్రింటింగ్ పడి వుంటుందే మోనన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ విధులకు హాజరవుతున్న సిబ్బంది తడిసిన సమాధాన పత్రాలను ఎలా దిద్దాలో, వాటికి మార్కులు ఎలా వేయాలి? భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతాయా అన్న భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నిజంగా అనారోగ్యంతో బాధపడుతూ విధులకు హాజరు కాలేమని విన్నవించుకొన్నా ఫలితం లేకుండా పోవడం, డిఇఓ వారిని వ్యంగ్యంగా మాట్లాడడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

బోర్లు వేయను కఠిన నిబంధనలు!


జిల్లాలో ఇకపై ఇష్టానుసారంగా బోర్లు వేసుకునేందుకు వీలుపడదు. ఇప్పటివరకు త్రాగునీటి అవసరాలు, వ్యవసాయానికి సాగునీరందించేందుకు రైతులు తమ ఇష్టానుసారంగా బోర్లు వేసుకునేవారు. ఇష్టానుసారంగా బోర్లు వేసుకోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీనిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వాల్టా చట్టం – 2002ను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ చట్టంలో పేర్కొన్న మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం బోర్లు వేసుకోవాలని ప్రకటించింది. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ చట్టాన్ని అమలుచేసే బాధ్యత జిల్లా నీటి యాజమాన్య సంస్థకు గతంలోనే అప్పగించిన సంగతి తెలిసిందే. వ్యవసాయ భూములు, అపార్టుమెంట్ల బోర్లు వేయాలంటే సంబంధిత శాఖకు ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. భూగర్భజల శాఖకు చెందిన నిపుణులు తనిఖీలు నిర్వహించి నీటి లభ్యతను పరీక్షిస్తారు. దీనికి 500 రూపాయలు ఫీజుగా చెల్లించాల్సి వుంటుంది. నిపుణులు గుర్తించిన ప్రాంతాల్లోనే బోర్లు వేయాలి. అంతేకాకుండా భూ గర్భజల శాఖ కార్యాలయంలో నమోదు చేసుకున్న కాంట్రాక్టర్లు నిబంధనలు అతిక్రమిస్తే అటువంటి వారి లైసెన్సులను రద్దు చేస్తారు.



నిప్పో సుబ్బారావుకు ఘన సన్మానం!

- 33ఏళ్లు ఫ్యాక్టరీ బరువు బాధ్యతలు మోసిన వ్యక్తి!

నిప్పో ఫ్యాక్టరీలో సుదీర్ఘకాలం ఆపరేషన్స్ విభాగంలో ప్రెసిడెంటుగా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన తలప్రోలు వెంకట సుబ్బారావుకు ఘన సన్మానం జరిగింది. కార్మిక సంఘ నేత గెరిక శివరాం ఆధ్వర్యంలో ఏప్రెల్ 12న స్థానిక వందన రెసిడెన్సీ హోటల్‌లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి ప్రస్తుత నిప్పో ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 33 ఏళ్లు బాధ్యతలు నిర్వర్తించిన సుబ్బారావు నిప్పో ఫ్యాక్టరీ అభివృద్ధికి విశేష కృషి చేయడంతోపాటు అటు కార్మికులు, ఇటు యాజమాన్యానికి మధ్య వారధిగా వుండి అందరి అభిమానాన్ని చూరగొన్నాడన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలోనూ చొరవ చూపేవారని ప్రశంసించారు. మరింత కాలం ఆయన సేవలు అందించి వుంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. కార్మిక నాయకుడు శివరాం మాట్లాడుతూ 1973లో నిప్పో ఫ్యాక్టరీని నెల్లూరులో స్థాపించారన్నారు. మొదట్లో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, అయితే 1980లో సుబ్బారావు బాధ్యతలు తీసుకొన్న తర్వాత ఫ్యాక్టరీ నిర్వహణ సాఫీగా నడిచిందన్నారు. కార్మికుల కుటుంబాల అభివృద్ధికి, వారి పిల్లల చదువులకు ఎంతగానో తోడ్పడ్డారని కొనియాడారు. ఈ సన్మానం ద్వారా కొంతైనా ఆయన రుణం తీర్చుకొనే అవకాశం లభించిందన్నారు. సన్మాన గ్రహీత సుబ్బారావు నిప్పో ఫ్యాక్టరీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొన్నారు. దీనిని స్థాపించి వందల కుటుంబాలకు జీవనోపాధి చూపిన ఓబుల్‌రెడ్డి గారు, ఆయన కుటుంబ సభ్యులు, కార్మికులు, సిబ్బంది అందరి సహకారంతో బాధ్యతలను చక్కగా నిర్వర్తించగలిగానన్నారు. తనకు జరిగిన ఈ సన్మానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిప్పో కాంట్రాక్టర్లు పొన్నవోలు దయాకర్ రెడ్డి, వేణుంబాక జనార్దన్‌రెడ్డి, సన్నపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిఎన్‌టియూసి నాయకులు భాస్కర్, జార్జి, హనుమంతరావులు పాల్గొని సుబ్బారావును ఘనంగా సన్మానించారు.



మహాత్మా జ్యోతిరావుపూలే 187వ జయంతి సందర్భంగా నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులోని పూలే, సావిత్రీబాయి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.

బలిపీఠం ఎక్కాల్సిందేనా?

మొదటి పేజీ కొరవ

ఇప్పటి రాజకీయాలలో నైతికతే లేదు కాబట్టి, మంత్రులంతా నిబ్బరంగా అధికార లాంఛనాలు అనుభవిస్తున్నారు. కేసులో నుంచి మంత్రులను తప్పించాలంటే ఆ 26 జిఓలు సక్రమమే అని ప్రభుత్వం కోర్టుకు తెలపాలి. ఆ పని చేస్తే జగన్ తప్పేమీలేదని కోర్టు ప్రకటిస్తుంది. జగన్ అంత సులభంగా కేసు నుంచి బయటపడడం కాంగ్రెస్‌కు ఇష్టం లేదు. జగన్‌ను ఇరికించాలంటే మంత్రులను బలి పెట్టక తప్పేట్లు లేదు. మొదట ముఖ్యమంత్రి మంత్రులను వెనకేసుకొని వచ్చాడు. అప్పుడు ఆయన కుర్చీ చాలా వదలుగా వుండింది. ఇప్పుడు ఆ కుర్చీకి గట్టిగా ఫెవికాల్ వేసి అతికించినట్లు స్థిరపడిపోయాడు. ఇప్పట్లో అవిశ్వాసం లేదు. ఎమ్మెల్యేల తిరుగుబాటూ రాదు. ఎన్నికల వరకు పదవి పదిలం. ఆ తర్వాత పోయినా తనకు వచ్చే నష్టం లేదు. జగన్ కేసుల వూబిలో కూరుకపోయేట్లు చేస్తే ఎన్నికలలో కొంతలో కొంత లాభం. అవినీతిని వ్యతిరేకించే ప్రజలు జగన్‌కు ఓటు వేయరు. అందువల్ల ఈ ఆరుగురు మంత్రుల విషయంలో కఠినంగా వ్యవహరించడమే రాజకీయంగా సమర్ధనీయమనే నిర్ణయానికి వచ్చాడట ముఖ్యమంత్రి. తన మంత్రివర్గం పున్నమి వెన్నెలంత స్వచ్ఛమైనదని చెప్పుకోవడం కోసం ఈ ఆరుగురికి ఉద్వాసన చెప్పబోతున్నాడని వినికిడి.

అటు అధిష్టానం ఇటు ముఖ్యమంత్రి కలిసి తమను బలిపీఠం ఎక్కించబోతున్నారని మంత్రులకు అర్ధమైపోయింది. ఆ ఉచ్చు తప్పించుకోవడం ఎట్లా అన్న మదనంలో పడిపోయి వున్నారు పాపం ఆ ఆరుగురూ.

రామనారాయణ

9వ పేజీ కొరవ

వాడికే అది సాధ్యం. అధికారం అనే మత్తు మనసు పొరలను క్రమ్మి వున్న సమయంలో అవి సాధ్యం కావు.

రామనారాయణరెడ్డి ప్రకటన మీద ఏ కారణం వల్లనో వైఎస్ఆర్ కాంగ్రెస్ వీర సైనికులు సరైన స్పందన చూపలేకపోయారు. వారి పార్టీలో వున్న నాయకత్వ లేమికి, నాకెందుకు అనే ధోరణికి ఇదొక రుజువు. వారు చేయలేని పని, రామనారాయణరెడ్డి స్వంత తమ్ముడు ఆనం జయకుమార్‌రెడ్డి చేసి చూపించాడు. "వైఎస్ఆర్‌తో మాకున్న సంబంధం కేవలం రాజకీయం కాదు. ఆయన మాకు దేముడితో సమానం. మా అన్నల ఉన్నత స్థితికి ఆయనే కారణం. తన స్వంత తమ్ముళ్ల వలె ఆదరించి అందలం ఎక్కించాడు. ఆయన వున్ననినాళ్లు దేముడనే పొగిడారు మా అన్నలిద్దరూ. ఇప్పుడు రాజకీయ పంథా మారింది కాబట్టి, ఆ కుటుంబానికి దూరమై వుండవచ్చు. కానీ అన్నం పెట్టిన వారి మీద ఇంత కఠినమైన భాషతో తిట్టడం మాత్రం నాకు బాధ కల్గించింది. కన్నీళ్లు తెప్పించింది. మా అన్న ఈ పని చేసి వుండాల్సింది కాదు" అన్నాడు జయకుమార్ రెడ్డి. రాజకీయాల కోసం విలువలకు ఇంతగా తిలోదకాలివ్వాలా అని ప్రశ్నించాడు జయ. వైఎస్ చనిపోయినప్పుడు ఆపుకోలేని ఏడుపు వచ్చింది. ఇప్పుడు మా అన్న మాటలతో మరొకసారి ఏడవవలసి వచ్చింది అని బాధపడ్డాడు జయకుమార్‌రెడ్డి. ఆయన ప్రకటన చాలా హుందాగా వుంది. కుటుంబ విభేదాలు తన విమర్శలో అణుమాత్రం వ్యక్తం చేయకుండా, సంస్కారవంతంగా మాట్లాడాడు జయ. రాజకీయ అనుభవం లేని తమ్ముడు చూపిన నిగ్రహం, రాజకీయాలలో పండిపోయిన రామనారాయణరెడ్డి ప్రదర్శించలేక పోవడం విచారకరం.

ఎస్పీపై ఆరోపణలు

9వ పేజీ కొరవ

ఇప్పటికీ రమణకుమార్ గారు ఆ మందిరం పూజారికి తన జేబులో నుంచి జీతం ఇస్తూ వస్తున్నారు.

రమణకుమార్ జీవన శైలి తెలిసినవారు ఇటువంటి ఆరోపణలు చేయరు. చేసినా వినేవారు నమ్మరు. దైవభక్తి, ఆధ్యాత్మిక భావనల విషయంలో ఆయన ఒక అధికారిగా కాక, స్వామీజీ వలె వ్యవహరిస్తుంటాడు. అంతటి భక్తిభావన వున్నవాడు దేముడి పేరుతో చందాలు దండుతారా? ఈ వార్తా కథనం కావాలని ప్రసారం చేసిందని, అది ప్రసారమైన సమయాన్ని బట్టే అర్ధం చేసుకోవచ్చు. ఇటువంటి కల్పిత ఆరోపణలు పట్టించుకోకుండా వదిలేయ్యడమే సరైన పద్ధతి. కానీ రమణకుమార్ సున్నిత మనస్కుడు. జీవితకాలం స్వచ్ఛంగా బ్రతికిన వాడికి, చిన్న ఆరోపణ కూడా మనసుకు బాధ కల్గిస్తుంది. ఆయన తీవ్రమైన మనఃక్లేశం అనుభవిస్తున్నాడు.

గిట్టని అధికారుల మీద బురద చల్లడం రాజకీయవాదుల నైజం. వాటిని ధీరత్వంతో ఎదుర్కోవడం తప్పనిసరి. రమణకుమార్ వంటి నీతి నిజాయితీలకు కట్టుబడే అధికారుల మనసు చెదరగొడితే సమాజానికే నష్టం. రాజకీయవాదుల కుత్సితం నుంచి కాపాడడానికి ప్రజల మద్దతు ఆయనకు పుష్కలంగా వుంది. ధైర్యంగా వుండమని మా సలహా.

నెల్లూరుముచ్చట్లు

3వ పేజీ కొరవ

ద్వారా పోలీస్ సంక్షేమ పూర్తి వివరాలు తెలుస్తాయని ఎస్పీ నిర్వాహకులను అభినందించారు.

జైలు డాక్టర్‌పై లక్ష్మయ్య దాడి

అనారోగ్యం పేరుతో బయటకు వెళ్లేందుకు యత్నించి, అందుకు సహకరించని జైలు డాక్టర్‌పై జీవితఖైదీ దాడికి యత్నించడం కలకలం రేపింది. జిల్లా జైలులో మాజీ కౌన్సిలర్ ఊటుకూరు లక్ష్మయ్య జీవిత ఖైదును అనుభవిస్తున్నాడు. ఏప్రెల్ 11న జైలు డాక్టర్ భక్తవత్సలం వద్దకు వచ్చి అనారోగ్యంగా వున్నట్లు లేఖ ఇవ్వమనగా అందుకు డాక్టర్ ఒప్పుకోకపోవడంతో దాడి చేసేందుకు ప్రయత్నించగా తోటి ఖైదీలు అడ్డుకొన్నారు. ఈ వ్యవహారం బయటకు పొక్కడంతో జైలు అధికారులు దీనిపై మిన్నకుండి పోవడంపై విమర్శలు వస్తున్నాయి.

100కు మందుబాబు బోణీ

నేరాలను అదుపు చేసేందుకు కొత్తగా పోలీస్ శాఖ రూపొందించిన 100 నెంబర్ ఫోన్‌కు మొదటగా త్రాగుబోతు ఫోన్‌చేసి పోలీసులను ముప్పతిప్పలు పెట్టాడు. ఈ సదుపాయాన్ని ఉగాది నాడు ఆరంభించారు. అదే రోజు భక్తవత్సలనగర్‌కు చెందిన ఒక వ్యక్తి పూటుగా మద్యం సేవించి కాయిన్ బాక్స్ నుంచి 100కు ఫోన్‌చేసి మహిళ సజీవ దహనం అని, నాలుగు శవాలు వున్నాయంటూ సమాచారం అందించడంతో పోలీసులు క్షణాల్లో అక్కడకు చేరుకున్నారు. ఎంత విచారించినా వివరాలు తెలియకపోవడంతో అనుమానం వచ్చి చూడగా మద్యం మత్తులో ఫోన్‌చేస్తున్న వ్యక్తిని గుర్తించి అతడిని పట్టుకొని తమదైనశైలిలో బుద్ధి చెప్పారు. మొత్తానికి డయల్ 100కు మంచి బోణీ లభించింది.

కార్మిక శాఖ చలివేంద్రాలు

కార్మిక శాఖ వేసవిని దృష్టిలో వుంచుకొని నగరంలో రెండు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. కొండాయపాళెం గేటు, కొత్తహాలు సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన వీటిని ఆ శాఖ కమిషనర్ విద్యాసాగర్, ఉప కమిషనర్ రఘు ప్రారంభించారు. మండుటెండల్లో పనిచేస్తున్న కార్మికులను దృష్టిలో వుంచుకొని తమ శాఖ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

మంచి రోజులు రానున్నాయి

బిజెపికి మంచి రోజులు రానున్నాయని, ఈ ఏడాదిలో పార్టీ పలు విజయాలను సొంతం చేసుకోనుందని ఆ పార్టీ జాతీయ నేత ఎం.వెంకయ్య నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉగాది పండుగను పురస్కరించుకొని శుభాకాంక్షలు చెప్పేందుకు స్వగృహంలో కలసిన కార్యకర్తలతో మాట్లాడుతూ పైవిధంగా వ్యాఖ్యానించారు. విజయనామ సంవత్సరంలో మనకు ఇక అన్నీ విజయాలేనని, ప్రజలకు పార్టీకి కార్యకర్తలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ సీజన్‌లో అత్యధిక ఎండ నమోదు!

ఈ సీజన్‌లో అత్యధిక ఎండ 43 డిగ్రీల సెంట్రీగ్రేడుగా 17వ తేది నమోదయ్యింది. 16వ తేది 41 సెంటీగ్రేడు డిగ్రీల ఎండ కాసింది. రోజురోజుకూ ఎండలు పెరిగిపోతుండడంతో జనం అల్లాడిపోతున్నారు. బయటకి రావాలంటేనే భయపడిపోతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారయ్యింది. ఉదయం తొమ్మిది గంటల నుంచి పదకొండు గంటల వరకు విధిస్తున్న విద్యుత్ కోతకు జనం ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం నగరంలో వున్న విద్యుత్ కోతను నాలుగు గంటల నుంచి రెండు గంటల చేస్తానని ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇచ్చిన హామీ ఒట్టి మాట అయ్యింది. కేవలం ఒక గంట మాత్రమే అదీ సాయంత్రం పూట విద్యుత్ కోత నుంచి జనానికి ఉపశమనం లభించింది. ఈసారి నెల్లూరులో ఎండలు రికార్డు సృష్టించేట్లున్నాయని చెప్పొచ్చు.

ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో నెల్లూరీయులు!





ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు 13, 14 తేదీల్లో విశాఖపట్నం లోని ఆంధ్రా యూనివర్సిటీ సెమినార్ హాల్‌లో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో నలుగురు నెల్లూరు జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మధు, సంఘంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం పెట్టిన బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కోలగట్ల సుధాకర్ (ఎస్‌టివి) ఎంపికయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అల్లూరు రహీం (జమీన్‌రైతు), పర్రి బాలకృష్ణ (ప్రజాశక్తి) లను ఎంపిక చేశారు. ఎపిడబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర కార్యవర్గంలో ఎన్నికైన నలుగురు నెల్లూరు జర్నలిస్టులు జిల్లాలో పలు జర్నలిస్టు ఉద్యమాల్లో పాల్గొన్న నేపథ్యం వున్నవారు.

రాష్ట్ర స్థాయిలో యూనియన్ ఉత్తమ జర్నలిస్టుల అవార్డు ఎంపిక ప్రక్రియను మొదలుపెడితే దీనికిగాను లక్ష రూపాయల మూలనిధికి సమకూర్చను మధు, రహీంలు ముందుకొచ్చారు.

మరణం



బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగులో పెద్ద రైతు కొండా కోటారెడ్డి సతీమణి కొండా శ్యామలమ్మ(82) 10వ తేది మరణించారు. ఆమె ఇద్దరు కుమారులు కొండా చంద్ర మోహన్‌రెడ్డి, కొండా రవీంద్రరెడ్డిలు దేశంలో పేరు మోసిన కాంట్రాక్టర్లు. కన్న తల్లిని కోల్పోయిన వీరికి మా సానుభూతి.

జనవాణి

2వ పేజీ కొరవ

భారతీయ పవిత్ర హైందవ సంప్రదాయాలకు తీవ్ర ముప్పుకలుగజేస్తున్న తరుణంలో భారతీయ మహిళలు వస్త్రధారణ విషయంలో బహుజాగ్రత్త వహించవలసి ఉంది. ముఖ్యంగా విద్యార్థినులు, టీనేజి అమ్మాయిలు పాశ్చాత్య పోకడలను అనుసరిస్తూ ఆధునిక పేరిట బిగుతు వస్త్రాలు ధరిస్తున్నారు. బాహ్య ప్రపంచంలో అందరి దృష్టి వారిపైనే ఉంటోంది. ఇటువంటి వస్త్రధారణను తల్లిదండ్రులు సైతం ప్రోత్సహించడం దురదృష్టకరం. మగవారిని రెచ్చగొట్టే విధంగా దుస్తులు ధరించడం మహిళలు మానుకోవాలి. ఆధునికత అనేది ఆలోచనా ధోరణిలో ఉండడం అత్యావశ్యకం.

పి.అరుణకుమారి నెల్లూరు

కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూరడం ఖాయం!

విద్యుత్ ఛార్జీలు పెంచాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిది కాదు. ఇప్పటికే ధరాఘాతంతో సతమతమవుతున్నపేద, అల్పాదాయ, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఇది శరాఘాతమే. ఒకవిధంగా ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యేకంగా విద్యుత్ కోతలు, గృహ విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రతిపాదను విరమించి ప్రస్తుత ఛార్జీలనే కొనసాగించాలి. పాత బకాయిలంటూ సర్‌ఛార్జీలను వసూలు చేసే ఆలోచన కూడా విరమించాలి. లేకుంటే కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా నష్టపోతోంది. కాబట్టి విద్యుత్ సంస్థల సిఫార్సులను ప్రభుత్వం తిరస్కరించాలి.

జి.వెంకటరమణయ్య కావలి

పదరంగం -63

నిర్వహణ : బాబాజీ

1		2	3	■	4	■	5	6	7
	■	8		■	9	10	■	11	
12	13	■	14				■	15	
■	16	17	■	■	■		■		■
18			■	19	20	■	21	■	22
	■	23		■	24	25	■	26	
27	28		■	29					
30		■	31			■	■		■
32		33		■	■	34	35		36
	■	37			■	38		■	

అడ్డం

1. మధువును గ్రోలె ఈగ (4)
5. విఫలం కాదు (3)
8. రూము (2)
9. అప్పు (2)
11. అటునుంచి అల్లరి (2)
12. అక్షరాలు (2)
14. చీకటిలో మెరిసే చిన్న పురుగు (4)
15. సమానము (2)
16. తెలుగు ఫింగర్, థౌజండ్స్ (2)
18. దగ్గర, సమీపమున (3)
19. అటునుంచి తాడు బంధం (2)
21. నిలువు 36 ముందు చేరిస్తే పేద్ద కథ (1)
23. మృగయా వినోదం (2)
24. అటునుంచి పలుకు పదము (2)
25. ఒక అల్పాహారం జగన్నాధుని క్షేత్రం (2)
27. తడబడిన ఖలుడు (3)
29. ఆ జాడిలో ఉన్నది ఆవకాయ (6)
30. రెండు జానల కొలత, పూలు ఈ లెక్కన కొంటాము (2)
31. మూడక్షరాలతో అడ్డం 19 (3)
32. తడబడిన పాతకము (4)
34. తమిళ హాస్యనటుడు అటు నుంచి వస్తున్నాడు (4)
37. దాహం గొన్నవాడు (3)
38. దుక్కిటెద్దుల మెడ మీద ఉంచేది (2)

నిలువు

1. విడిది (3)
2. వైరము (2)
3. ముసలి తనము (3)
4. తగ్గుదల (3)
6. పంట (4)
7. గోచీ (3)
10. క్రింద నుంచి సహాయం (3)
13. తెలుగు కాల్ ఆహ్వానం (3)
17. వేలకి వేలు (4)
18. దాగు కొనే ఆట (6)
20. శక్తి, సామర్థ్యం పాటతో మొదలు (4)
22. మోసము, గారడి కాదు (3)
25. క్రింద నుంచి ఒక విరామ చిహ్నం (2)
26. సంచలన హిందీ సినీ నటి (4)
28. గాడిద (3)
29. నిరాశకాదు (2)
31. మూడు 'పా'లు (3)
33. కోతి (2)
34. క్రింద నుంచి లెగ్ (2)
35. చల్లన కాదు హాట్ (2)
36. జాలం (2)

సమాధానాలు

పదరంగం -62


1అ	2ను	ప	మా	3న	4ము	■	5అ	తి	6వ
7ప	తి	■	■	8గ	ద్ద	9గో	రు	■	ల్లె
రా	■	10ఆ	11హా	రం	■	12దా	ణా	■	వా
హ్ణం	■	13ధ్వ	ని	■	14ది	నం	■	15చే	టు
■	16కా	ర్యం	■	17వా	న	■	18దా	రి	■
19పా	లం	■	20మ	స్త	క	21ము	■	22క	23పి
24లి	లో	గి	■	25ప	రు	వా	26త	■	ల్ల
మే	■	■	27కా	ము	డు	■	28రు	క	ల
29ర	మ	30ణు	లు	■	■	31వీ	ణ	■	మ
■	■	32పు	ష్యం	■	33ర	పు	ము	■	ర్రి

సంక్షిప్త సింహపురి

శుభ్రం - పరిశుభ్రం!

నెల్లూరు కార్పొరేషన్‌లో విలీనమైన బుజబుజ నెల్లూరు, కొత్తూరు, కల్లూరుపల్లి, అంబాపురం, నారాయణరెడ్డిపేట గ్రామాల్లో నగర పాలక సంస్థ శానిటేషన్ విభాగం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టింది. ఇన్‌ఛార్జ్ కమిషనర్ సంపత్ ఆధ్వర్యంలో ఈ ప్రాంత ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. విలీనమైన ఈ గ్రామాలలో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెత్త కుప్పలు, చెట్లను కార్పొరేషన్ శానిటేషన్ అధికారులు తొలగించారు. ఈ కార్యక్రమాల్లో శానిటేషన్ సూపర్‌వైజర్ శివనాగేశ్వరరావు, కార్పొరేషన్ మేనేజర్ వి.శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు ఈశ్వరయ్య, కె.వి.శేషయ్య, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జగదీష్‌కు అరుదైన గౌరవం!



నెల్లూరీయుడు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల శాస్త్రవేత్త డాక్టర్ ఎ.జగదీష్ ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో సెప్టెంబర్ 16 నుంచి 18వ తేది వరకు జరిగే అంతర్జాతీయ బయో ఎనర్జీ మరియు బయో ఫ్యూయల్ అండ్ థెయిర్ ఇంఫాక్ట్ ఆన్‌ది గ్లోబల్ ఎకానమీ సదస్సుకు ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఆయన నేతృత్వంలోనే ఈ అంతర్జాతీయ సదస్సు జరుగుతుంది. డాక్టర్ జగదీష్ ప్రత్యామ్నాయ ఇంధన వనరులు, అప్రాప్రియేట్ టెక్నాలజీలలో విశేష కృషి చేశారు. ఇప్పటికే 30 దేశాలలో జరిగిన అంతర్జాతీయ వైజ్ఞానిక సదస్సులో పాల్గొని తన పరిశోధనలు సమర్పించారు. ప్రతిష్టాత్మక మార్గరేట్ నోబుల్ ఫౌండేషన్, సీటెల్, అమెరికా అవార్డుతోపాటు మరో 15 జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకొన్నారు.

కుష్టు రోగులకు ఆహార వస్తువుల పంపిణీ



నెల్లూరు పెద్దాసుపత్రిలోని లెప్రసీ వార్డును అప్నా ఇంజనీరింగ్స్ సంస్థ అధినేత బి.ఎన్.రాజు ఇటీవల సందర్శించారు. కుష్టు రోగులను పరామర్శించిన ఆయన మూడు కట్టల బియ్యం, కూరగాయలు, పప్పుదినుసులు, రొట్టెలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ఉండాలని, ఆత్మస్థైర్యాన్ని మించిన దివ్య ఔషధం మరొకటి లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిహెచ్ వార్డు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ప్రవీణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ సిఎంకె రెడ్డికి పెద్ద బాధ్యత!




నెల్లూరీయుడు, చెన్నైలో పేరుగాంచిన డాక్టర్ సిఎంకె రెడ్డికి పెద్ద పదవి లభించింది. ఆయన్ను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ డేవిడ్ రాజ్ దక్షిణ భారతదేశంలోని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఛైర్మన్‌గా నియమించారు. ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో నడిచే సంస్థ ఇది. డాక్టర్‌గా బిజీగా ఉండే సిఎంకె రెడ్డి చెన్నైలో తెలుగు అసోసియేషన్‌తోపాటు ఇతర సంస్థల నిర్వహణలో చాలా బిజీగా ఉంటారు. ఇప్పుడు నిర్వహించిన పదవులకన్నా మిన్నగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక రాష్ట్రాలకు సంబంధించిన మానవ హక్కుల వ్యవహారాలను డాక్టర్ సిఎంకె రెడ్డి పర్యవేక్షించాల్సి వుంది.

గాలి పట్టని పెట్రోల్ బంకులు!

నెల్లూరు నగరంలో వివిధ కంపెనీల పెట్రోలు బంకులున్నాయి. ఈ బంకుల్లో పెట్రోల్, డీజిల్ పట్టించుకొన్న ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లకు విధిగా గాలిపట్టే యంత్రాలు కూడా ఉన్నాయి. చాలా బంకుల్లో పేరుకు గాలిపట్టే యంత్రాలున్నా పట్టడం లేదు. గాలి పట్టేందుకు ప్రత్యేక సిబ్బంది, వారికి జీతాలు ఇవ్వాల్సి వస్తుందని పెట్రోల్ బంకుల యాజమాన్యాలు ద్వంద్వనీతిని పాటిస్తున్నాయి. ఈ విషయంలో సంబంధిత శాఖాధికారులు తనిఖీచేసి పెట్రోల్ బంకుల యాజమాన్యాలను కట్టడి చేయాల్సి వుంది.

ఆరోగ్యాన్ని దెబ్బతీసే కూల్‌డ్రింక్స్!

ఆరోగ్యానికి చేటు తెచ్చే కూల్‌డ్రింక్స్‌ను త్రాగడం మానేసి వాటికి బదులు చల్లని మజ్జిగ త్రాగాలని కోరుతూ జనవిజ్ఞానవేదిక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏప్రెల్ 11వతేదీ గాంధీబొమ్మ సెంటర్‌లో ఈ వేదిక ఆధ్వర్యంలో కూల్‌డ్రింక్స్‌కు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రకృతి సిద్ధంగా తయారైన ఉగాది పచ్చడిని ఈ సందర్భంగా అందరికీ పంచిపెట్టి దాని వలన ఆరోగ్యానికి జరిగే మేలును వివరించడంతోపాటు కూల్‌డ్రింక్స్ వలన కలిగే అనర్థాలను విశదీకరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకరయ్య మాట్లాడుతూ కూల్‌డ్రింక్స్‌ను నిల్వ చేసేందుకు వినియోగించే పురుగు మందుల వలన ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయన్నారు. అలాంటి శీతల పానీయాలను త్రాగడం వలన నాడీ వ్యవస్థపై ప్రభావం పడడంతోపాటు జ్ఞాపకశక్తి మందగించడం, క్యాన్సర్ వంటి వ్యాధుల బారినపడే అవకాశం వుందని హెచ్చరించారు. దీనిని దృష్టిలో వుంచుకొని పెద్దలు, పిల్లలు శీతల పానీయాలకు స్వస్తి చెప్పి ప్రకృతి సిద్ధంగా తయారైన మజ్జిగలాంటి వాటిని త్రాగాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూల్‌డ్రింక్స్‌తో టాయిలెట్లు శుభ్రపరచి వాటిలో వాడే యాసిడ్ ఏవిధంగా పనిచేస్తుందో ప్రజలకు అర్థమయ్యేలా చూపించడంతోపాటు కూల్‌డ్రింక్స్ మానేస్తామంటూ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు గౌస్, డాక్టర్ ఖదీర్, డాక్టర్ శ్రీను, డాక్టర్ రమణయ్య, డాక్టర్ దత్తాత్రేయ, ఆనందరామ్‌సింగ్, సూర్యప్రకాశరావులు పాల్గొన్నారు.



రైతు లోకం

చౌడు నేలలు - యాజమాన్యం!

చౌడు నేలలు ప్రధానంగా 2 రకాలు. తెల్ల(పాల) చౌడు మరియు నల్ల (కారు) చౌడు.

తెల్ల చౌడు నేలలు:

వేసవి కాలంలో కొన్ని నేలల ఉపరితలంపైన తెల్లటి చౌడు పేరుకొని వుంటుంది. ఈ సమస్యను అధిగమించేందుకు భూమిపై పేరుకొన్న చౌడును పారతో చెక్కి తీసివేయాలి. పొలాన్ని మొదట బాగా దున్ని సాలభ్యాన్ని బట్టి చిన్న మడులుగా చేసుకోవాలి. ప్రతి మడిలో సుమారు 20 సెంటీమీటర్ల లోతు నీరు నిల్వ వుండేటట్లు సాగు నీటిని పెట్టాలి. ఈ నీటిని మడిలో నాలుగు లేక ఐదు రోజులు నిల్వ వుంచి భూమిలో ఇంకనివ్వాలి. తరువాత మురుగు నీటిని కాలువల ద్వారా తీసివేయాలి. ఈ విధంగా 3-4 సార్లు చేస్తే చౌడు తీవ్రత చాలా వరకు తగ్గుతుంది. మెట్ట ప్రాంతాల్లో బోదెలు, సాళ్ళు నిర్మించి సాళ్ల మధ్యలో విత్తాలి. బోదె మధ్యలో విత్తరాదు. పశువుల ఎరువు, కంపోస్టు మరియు పచ్చిరొట్ట ఎరువులు వాడాలి.

డాక్టర్ కె.పుల్లంరాజు
కోఆర్డినేటర్,
ఏరువాక (డాట్ సెంటర్), నెల్లూరు.

కౌరు చౌడు నేలలు:

ఈ భూమిలో నీరు త్వరగా భూమిలోకి ఇంకదు. ఎండినప్పుడు నేల చాలా గట్టిగా వుంటుంది. ఈ నేలలను సాగు చేయడానికి జిప్సంను వేయాల్సి వుంటుంది. ఎకరాకు 1.2 నుంచి 1.6 టన్నుల జిప్సం అవసరమవుతుంది. జిప్సంను నేలపై చల్లి మట్టిలో కలిసేలా పైపైన గొర్రుతో దున్నాలి. మొత్తం జిప్సంను ఒకే దఫా వేయాలి. తరువాత నీటిని మడిలో నిల్వ వుంచాలి. మురుగునీటిని కాలువల ద్వారా బయటకు పంపాలి. చెరకు ఫ్యాక్టరీలలో వ్యర్థ పదార్థంగా మిగిలే ప్రెస్‌మడ్‌ను కూడా జిప్సంకు బదులుగా వాడవచ్చు. ఎకరాకు 1.2 నుండి 1.6 టన్నులు వేయాలి.

తెల్ల చౌడు ఒక మోస్తరుగా వుంటే, జీలుగను పెంచి మట్టిలో కలియదున్నితే చౌడు ప్రభావం తగ్గుతుంది.

Regn.No. : RN 1156 / 57 J/Nellore/008/12-14





ఉగాది
మరియు
శ్రీరామనవమి శుభాకాంక్షలతో...


కావలి చుట్టుప్రక్కల గ్రామీణవాసులైన
సన్నకారురైతు మరియు సామాన్య కుటుంబీకుల
పిల్లల మంచి భవిష్యత్తుకై
రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత
శ్రీ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి గారి
ఆధ్వర్యంలో నూతన పాఠశాల
ప్రారంభోత్సవ శుభసందర్భముగా వారికి
మా హార్థిక శుభాకాంక్షలు.

CBSE Syllabus
Nursery to Grade V

RAMIREDDY SUBBARAMI REDDY
INTERNATIONAL SCHOOL
NH-5, GOWRAVARAM(V),Kavali- 524 202
SPSR Nellore Dist., Andhra Pradesh
Cell : 84999 29109, 85019 51115
e-mail : info@rsris.in

2013-2014 సంవత్సరానికి
అడ్మిషన్లు ప్రారంభమైనవి.

కావలి రూరల్ మండలం
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు



ఉత్తరక్రియలు

మా ఇంటి దైవం, మా అభివృద్ధికి కారకులు
శ్రీమతి కొండా శ్యామలమ్మ గారు
తేది 10-04-2013 బుధవారం నాడు స్వర్గస్తులైనారు.
వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భర్త
కొండా కోటారెడ్డి
కుమారులు - కోడళ్లు
కొండా చంద్రమోహన్‌రెడ్డి - స్వర్ణలత
కొండా రవీంద్రరెడ్డి - అరుణ
మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు, మునిమనుమరాలు

పెద్దకర్మ : తేది 24-04-2013 బుధవారం బుచ్చిరెడ్డిపాళెం మండలం,
దామరమడుగు గ్రామములోని మా స్వగృహము నందు జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore. E-mail : jaminryot@yahoo.com